ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 20 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 153 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సిఎం సిద్దరామయ్యకు తాత్కాలిక ఉపశమనం

ఎలాంటి చర్యలు తీసుకో వద్దని హైకోర్టు ఆదేశం



# దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ

### స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం
### క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహక శిక్షణ ఇవ్వాలి
### యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ
### సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):** దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో

## రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ
# సంబురాలు

-సిఎం రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క తదితరులు
-కెటిఆర్‌కు రాఖీ కట్టిన బిఆర్ఎస్ మహిళా నేతలు
-చెల్లెలు కవితతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న కెటిఆర్
-మహిళలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కతో పాటు పలువురు రాఖీ కట్టారు.రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీతక్కతో పాటు ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ ఛైర్మన్లు బండ్రు శోభారాణి, నెరెళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. తనకు రాఖీలు కట్టిన మహిళా నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

### కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్ మంత్రులు



**హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ తరపున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, వివేక్ ఠాకుర్, రాజేభోస్లే, బిప్లబ్ కుమార్ దేబ్(భాజపా), మీసా భారతి(ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణుగోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారంతా రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

## ప్రజల కోసం పనిచేయడం ముఖ్యం

### పదోన్నతులు పొందిన ఉద్యోగులతో భట్టి

**హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో ఎస్పీడీసీఎల్‌లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులు.. ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను అభినందించారు.
ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం ఆ మార్పు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రానికి ఫలితం ఉంటుందన్నారు. ఉద్యోగులందరూ కూడా ఈ రాష్ట్రం నాది, ఈ ప్రభుత్వం నాది, ఈ రాష్ట్ర ప్రజలు నా వాళ్ళు, వాళ్ల సేవ కోసమే నేను నియమించబడ్డానని మీరంతా భావించాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఉద్యోగులు, అధికారులు బాగా పనిచేసే వాతావరణ కల్పించడం కోసం పదోన్నతులు ఇవ్వాలని




## రుణమాఫీ కాలేదంటే..
# అరెస్ట్ చేస్తారా

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



## తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల
# ఆవర్తన ద్రోణి

రానున్న మూడు రోజులు భారీ వర్షాలు -పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు
హైదరాబాద్ నగరంలో దంచికొట్టిన వాన -పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు



## క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి
# దయనీయం

క్యాబ్‌లో ప్రయాణించి సమస్యలు తెలుసుకున్న రాహుల్



## రుణమాఫీ కాలేదంటే..

# అరెస్ట్ చేస్తారా

**హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):**

రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ (30 ఒ౹బి) పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని
చెప్పారు. ఏం చేయాలో తెలియక చివరకు రో÷-డడెక్కి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నదని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని చెప్పారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారని వెల్లడించారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో మాత్రం అట్టర్ ఎ÷-లాప్ అయ్యారని ఎద్దేవాచేశారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారని చెప్పారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. అదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా బీఆర్ఎస్ పార్టీ కార్యచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ

పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చి దిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు. ÷ూష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ÷ున్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయలు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు.. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశా క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, ఆయా క్రీడాకారులు పతకాల సాధనకు శ్రమించిన తీరు, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరు, వారికి ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం తదితరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పటికే
స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టామని, స్పోర్ట్స్ యూనివర్సిటీ యంగ్ ఇండియా పేరు ఖరారు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు యంగ్ ఇండియా పేరు పెడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తిమంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం

న్యూఢిల్లీ,ఆగస్ట్19: క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది. రైడ్ బుక్ అయితేనే పని. లేదంటే లేదు.. తొలుత ఉబెర్, ఓలా ఇతర కంపెనీలు డ్రైవర్లకు మంచి కమిషన్ ఇచ్చేవి. తర్వాత కమిషన్లు తగ్గించాయి. రైడ్స్ ఆశించిన స్థాయిలో రావడం లేదు. మెట్రో పాలిటన్ సిటీలో కుటుంబాన్ని పోషించేంత ఆదాయం డ్రైవర్లు పొందడం లేదు. ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుర్తు చేశారు. సోమవారం రాహుల్ గాంధీ ఉబెర్ క్యాబ్ బుక్ చేసుకొని ఢిల్లీలో ప్రయాణించారు. ఉత్తరప్రదేశ్ ఎటాహ్‌కు చెందిన డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయత్‌లో 11 నిమిషాల పాటు మాట్లాడారు. డ్రైవర్ తన సమస్యలను రాహుల్ గాంధీకి వివరించారు. ఆ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన విధానాలను రూపొందిస్తామని రాహుల్ గాంధీ వివరించారు. ఆ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇండియా కూటమి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. 'తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం వల్ల క్యాబ్ డ్రైవర్లు లాంటి చిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇది దేశంలోని కార్మికుల పరిస్థితికి అద్దం పడుతోంది. ఉబెర్ కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తో ఇదే విషయం మాట్లాడా. తర్వాత అతని కుటుంబాన్ని కలిశాను. క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించా. డ్రైవర్లు అహో రాత్రులు కష్టపడతారు. డ్రైవర్లు ఎలాంటి పొందుపు చేయరు. కుటుంబ భవిష్యత్ కోసం ఏమి కూడబెట్టరు. క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన విధానాలు రూపొందించి న్యాయం చేస్తాయి అని' రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'డ్రైవర్లకు సామాజిక భద్రత ఉండటం లేదు. రైడ్స్ అంత ఈజీగా బుక్ కావడం లేదు. బుక్ అయిన తక్కువ కమిషన్ వస్తోంది. తక్కువ వేతనంతో జీవనం కొనసాగిస్తున్నాం. ఒకానొక సందర్భంలో సొంత ఊరికి వెళదామని అనుకున్నా. క్యాబ్ నడిపి ఢిల్లీలో జీవించడం కష్టమని తెలిసింది అని' క్యాబ్ డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్ రాహుల్ గాంధీకి వివరించారు.రాహుల్ గాంధీ రైడ్ ముగిసిన తర్వాత డ్రైవర్ పిల్లలకు బహుమతి అందజేశారు. ఆ మరుసటి రోజు క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో రాహుల్ గాంధీ భోజనం కూడా చేశారు. క్యాడ్ డ్రైవర్ల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు డ్రైవర్ల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని అనుకుంటున్నాయి. ఆ విధానం దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరతాం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. డ్రైవర్ల జీవన ప్రమాణ స్థాయి పెంచేందుకు కృషి చేస్తామని రాహుల్ గాంధీ భరోసానిచ్చారు. ప్రతిపక్ష నేత హామీతో క్యాబ్ డ్రైవర్ల ఒకింత సంతోషంగా ఉన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు సైతం కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఈ 12 ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సుదీర్ఘకాలంగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు(2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా... జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్‌కు కీలకమైనందున ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు పార్టీ నేతలు వివరించారు. తెలంగాణలో కే కేశవరావు తమ పదవులకు, పార్టీలకు రాజీనామాలు చేశారు. దాంతో దేశవ్యాప్తంగా మొత్తం 12 రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఖాళీ స్థానాలకు సెప్టెంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అభిషేక్ మనుసింఘ్వీని రంగంలోకి దించారు. దాంతో ఇవాళ ఆయన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముందు ఆయన అసెంబ్లీకి వెళ్లారు. అక్కడ తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సింఘ్వీకి స్వాగతం పలికారు. ఆయన మెడలో పూలమాల వేసి, కాంగ్రెస్ కండువా కప్పి సత్కరించారు.



## తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తన ద్రోణి

హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):

తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని
ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడు తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్నారు. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఆదివారం రోజు ఉత్తర అంతర్గత కర్ణాటక మరియు పరిసర తెలంగాణ ప్రాంతం వద్ద కొనసాగిన ఆవర్తనం ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. నిన్నటి ద్రోణి, ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఆవర్తనం నుంచి తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తులో కొనసాగుతున్నది. ఈ కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా దంచి కొట్టిన వర్షం కారణంగా వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మాన్?సూన్ టీమ్స్ రోడ్లపై వాటర్ లాగింగ్ ఏరియా క్లియర్ చేస్తుంటే.. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసే పనిలో తలమునకలై ఉన్నారు. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల ఉన్నట్టుండి భారీ వర్షం కురిసింది. ఉరుములు లేవు. మెరుపులు లేవు. కాసేపట్లో మబ్బులు కమ్మాయి. కుండపోత కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠితో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం
కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారుల ఇక్కట్లు మాటలతో వర్ణించలేం. మాసబ్‌ట్యాంక్, ప్యారడైజ్, షేక్ పేట్ నాలా , రసూల్‌పుర, బేగంపేట, ఎన్టీఆర్ భవన్, జూబ్లీచెక్‌పోస్ట్‌లో ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. జీహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర ప్రజలను హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరపి లేకుండా కుండ పోతగా వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు జలమయమైనాయి. ఈ వర్షం కారణంగా.. ఆ యా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో.. వాహనాదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం ఇప్పటికే వెల్లడించింది. దీంతో ఎల్లో అలర్ట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇంకోవైపు.. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కూడిన వానలు పడతాయని వెల్లడించింది. ఆగస్ట్ 20వ తేద వరకు తెలంగాణలోని అత్యధిక జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసిన విషయం విదితమే.

## ప్రజల కోసం పనిచేయడం ముఖ్యం

నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆలోచనలను అమలు చేసే క్రమంలో కింది స్థాయి వరకు ఉద్యోగులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. మీ కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. మీరు ప్రజల కష్టసుఖాల్లో భాగం కావాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు పెట్టే ప్రతి సంతకం, తీసుకునే ప్రతి నిర్ణయం, చేసే ప్రతి పని సామాన్యుడికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. మీ పనిలో మానవీయకోణం ఉండాలని విక్రమార్క అన్నారు.

## సిఎం సిద్దరామయ్యకు తాత్కాలిక ఉపశమనం

బెంగళూరు,ఆగస్ట్19: కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని ట్రయిల్ కోర్టును కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. ముడా కుంభకోణంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్ అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాలను నిలిపి వేయాలంటూ సీఎం సిద్దరామయ్య సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌పై సింగిల్ బెంచ్ జడ్జి హేమంత్ చందన్‌గౌడ్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఎం సిద్దరామయ్య తరపు న్యాయవాదీ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలను వినిపించారు. ఆ క్రమంలో ఆగస్ట్ 29వ తేదీ వరకు సీఎం సిద్దరామయ్యను ఎలాంటి విచారణ జరప వద్దని న్యాయమూర్తికి వివరించారు. దీంతో న్యాయవాది సింఘ్వీ వాదనలతో సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన గౌడ్ ఏకీభవించారు. దీంతో ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకో వద్దని ఆదేశించింది. మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో సీఎం సిద్దరామయ్య ప్రమేయం ఉందంటూ.. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం తదితరులు.. ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రత్యేక కోర్టుకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లాత్ ఆగస్ట్ 17వ తేదీన అనుమతి ఇస్తూ.. ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను వెంటనే రద్దు చేయాలంటూ సిఎం సిద్దరాయమ్య.. సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌ను సోమవారం సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ విచారించారు. సీఎం సిద్దరామయ్యను ఆగస్ట్ 29వ తేదీ వరకు ప్రాసిక్యూషన్ చేయకూడదంటూ సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ ఆదేశించారు. దీంతో సీఎం సిద్దరామయ్యనకు తాత్కాలిక ఉపశమనం లభించినట్లు అయింది.

## రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ

# సంబురాలు



సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించు కోవడం మన సంస్కృతి అని అన్నారు. ప్రతి అడపడుచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ పండగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో.. అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరేగే అవకాశం ఇద్దాం.. ఎదగనిద్దాం అంటూ అందరికీ రాఖి పండగ
శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు కూడా రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపానని.. చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో రాఖీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మహిళా నేతలు రాఖీ కట్టారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ విప్ గొంగిడి సునీత, ఇతర నేతలు కేటీఆర్‌కు రాఖీ కట్టి హారతిపట్టారు. మాజీ మంత్రి సత్యవతి.. అక్షింతలు వేసి కేటీఆర్‌ను ఆశీర్వదించారు. రాఖీ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. సాధారణ ప్రజలతోపాటు సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా రాఖీ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. జైల్లో ఉన్న తన సోదరి కల్వకుంట్ల కవిత ను ఉద్దేశించి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆవేదనతో కూడిన పోస్ట్ చేశారు. తన సోదరి కవిత ఈ రోజు తనకు రాఖీ కట్టలేకపోవచ్చునని, కానీ ఆమెకు ఏ కష్టమొచ్చినా తాను ఎళ్లవేలలా అండగా ఉంటానని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఈ రోజు నువ్వు రాఖీ కట్టలేకపోవచ్చు. కానీ నీకు కష్టమొచ్చినా నేను అండగా ఉంటా' అని ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు లవ్ సింబల్‌ను జతచేశారు. గతంలో సోదరి కవిత తనకు రాఖీ కట్టిన ఫొటోను షేర్ చేశారు. బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు హరీశ్‌రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నా చె÷-లలెళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని చెప్పారు. పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తా నన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణకు రాజీవ్‌కు ఏం సంబంధం

**సచివాలయం ఎదురు విగ్రహాన్ని ఆమోదించం**
**బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే తొలగిస్తాం**
**విమానాశ్రయం తదితర పేర్లు కూడా మార్చేస్తాం**
**కాంగ్రెస్ నిర్ణయంపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్19(అక్షరం న్యూస్):**

:తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్నట్లు వెల్లడించారు. రాఖీ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలపై మండిపడ్డారు. రాజకీయాల్లో అధికారం, పదవులు శాశ్వతం కాదన్నారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని చాటేలా కేసీఆర్ సచివాలయాన్ని కడితే.. కాంగ్రెస్ సర్కారు రాజీవ్ విగ్రహం చేయడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. వందలమంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా ? నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం విగ్రహాన్ని పెట్టినా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పారు. అలాగే, రాష్ట్రంలో రాజీవ్ పేరుతో ఉన్న రింగ్ రోడ్డు, హైదరాబాద్ విమానాశ్రయం సహా ఇతర సంస్థల పేర్లను సైతం మారుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో ఇందిరా గాంధీ, రాజీవ్ పేర్లతో హైదరాబాద్‌లో చాలానే ఉన్నాయన్న కేటీఆర్.. కాంగ్రెస్ ఇప్పటికైనా మారకుంటే అధికారంలోకి వచ్చాక మారుస్తామని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మనసు మార్చుకుని అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో పెట్టుకో లేకపోతే జూబ్లీహిల్స్‌లో లేదంటే.. ఇంట్లో పెట్టుకోవాలన్నారు. అంతేగానీ తెలంగాణ తల్లిని అవమానిస్తే ఊరుకోమన్నారు.

# రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడమే ప్రధాన లక్ష్యం

**రామగుండం పోలీస్ కమిషనర్ ఏం. శ్రీనివాస్**

**పెద్దపల్లి పట్టణంలోని ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్, ఐ ల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రధాన కూడాళ్ళ పరిశీలించిన సీపీ**

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో కూనరం క్రాస్ రోడ్, కమాన్ చౌరస్తా, అయ్యప్ప టెంపుల్ ఏరియా, బస్ స్టాండ్ మరియు మంథని ఫ్లై ఓవర్ చౌరస్తా లో వద్ద ట్రాఫిక్ సిగ్నల్ సిస్టం ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్, ఐ ల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ లతో కలిసి పరిశీలంచడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....జాతీయ రహదారుల సంబందించిన వారు, రెవిన్యూ, మున్సిపల్ శాఖ, పంచాయితీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి ,సంబంధిత గ్రామ పంచాయితీ అధికారులు పోలీస్ శాఖ వారు కలిసి కమిషనరేట్ లోని అన్ని రోడ్ల సమగ్ర సమాచారం, ఏ రోడ్డుపై ఎక్కడెక్కడ క్రాసింగ్స్, ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రధాన పట్టణాల గుండా ఉన్న ప్రధాన రహదారిపై అధికవాహనాల రాకపోకలు ,రద్దీ కారణంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ ట్రాఫిక్ సిగ్నల్స్ ను, ఐల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. దానిలో భాగంగా ముఖ్య మైన ప్రధాన కూడాళ్ళ ను ముందుగా గుర్తించి ప్రధాన రహదారి పై ఈ సిగ్నల్స్ ఏర్పాటు వలన ప్రమాదాలు జరగడం తగ్గుతుంది ట్రాఫిక్ రేగ్యులైజేషన్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ కు ఉపయోగపడుతుంది అని అన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు వలన ప్రమాదాల నివారణ, అధిక వేగంగా ప్రయాణం చేసేవారిని నియంత్రణ చేయవచ్చు అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు తో ప్రమాదాలు తగ్గుముఖం పడుతాయి.ట్రాఫిక్ సమస్యలు తీరుతాయి అన్నారు.



ముఖ్యంగా జాతీయ రహదారులపై వేగాన్ని నియంత్రించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది .జాతీయ రహదారులపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే అవకాశం లేదని అందువల్ల దానికి ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను , స్పీడ్ బ్రేకర్స్, యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాల వద్ద హెచ్చరికలు, సూచనలు చేసే బోర్డులను రేడియం స్టిక్కరింగ్ తో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**




**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు -19 అక్షరం న్యూస్**

ముత్తారం మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.ఆదివారం అర్ధరాత్రి సమయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మండల కేంద్రంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,లి ముత్తారం మండల కేంద్రంలో గంట భీమయ్య అనే వ్యక్తి వద్ద అక్రమంగా ఉన్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. గంట భీమయ్య పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...!

**మాల మహానాడు సంఘం నాయకుల పిలుపు.**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్ట్ - 19 (అక్షరం న్యూస్):**


ఈ నెల 22న జరిగే రాజన్న సిరిసిల్ల జిల్లా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు సంఘం నాయకుల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో సోమవారం మీడియా సమావేశంలో నిర్వహించి, చలో కలెక్టరేట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో క్రిమిలేయర్ పేరుతో ఎస్సీల హక్కుగా ఉన్న రిజర్వేషన్ రద్దు చేసే కుట్రను బిజెపి చేస్తుందని తెలిపారు. అందుకు నిరసనగా చలో కలెక్టరేట్ కార్యక్రమంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రాజాసింగ్ లు బహిరంగంగానే మాట్లాడారని గుర్తుచేశారు. కానీ ప్రజల దెబ్బకు తగినన్ని సీట్లు రాకపోవడంతో తోక ముడిచారని, ఎస్సీలను చీల్చడానికి నిరసనగా ఆగస్టు 22 ఉదయం 11 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, దళిత సంఘాల నాయకులు గుంటి వేణు,నాయకులు గొట్టే లింబయ్య, సిరిగిరి రామచందర్ కౌన్సిలర్,డా మునిందర్, తదితరులు ఉన్నారు.

## క్షత్రియ సేవా సమితి సమావేశంలో సీఎం వెంట రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిక్షత్రియ సేవ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి తో కలిసి రామగుండం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు

క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్షత్రియ సోదరులు చూపిన ప్రేమాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేను.తెలంగాణ అభివృద్ధిలో వారి ఆలోచన, పాత్ర, ప్రమేయం ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.రాజకీయ, ఆర్థిక, సామాజిక కోణంలో అన్నీ వర్గాలతో సమానంగా క్షత్రియుల క్షేమం, సంక్షేమం విషయంలో ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి మాట ఇస్తున్నాను అని అన్నారు.



## రామగుండం పోలీస్ కమీషనరేట్ లో రాఖీ పండుగ వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రాఖి పండుగ సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో. సోమవారం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో పోలీస్ వారికీ రాఖి కట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారికి బ్రమ్మకుమారి పద్మ రాఖీ కట్టారు. బ్రమ్మ కుమారి పద్మ మాట్లాడుతూ.. అనురాగం, అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్ అనురాగం..ఆప్యాయత..అనుబంధాలను పంచేదే రాఖీ పండుగ అని ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలూ పనిచేసే పోలీసుల, వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించాలని పేర్కొన్నారు. జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషాలతో మనుషులు జీవించాలన్నారు. సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ... సోదరీసోదరుల అనుబంధానికి గుర్తు రక్షాబంధన్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా రామగుండం కమిషనర్ కు వచ్చి సమాజంలోని అన్ని అందరికీ రక్షణ కల్పించే పోలీసు వారికి దైవ శక్తి రక్షణ ఉండాలని పోలీస్ వారి గురించి ఒక మంచి ఉద్దేశంతో ఇక్కడికి వచ్చిన అందరికి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారిలకు సిపి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, కన్న మధు , మల్లేషం, శ్రీనివాస్, బ్రహ్మకుమారీలు కీర్తి, సరోజన ,హరీష్ లు పాల్గొన్నారు లు హాజరయ్యారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -19 అక్షరం న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ హర్ష మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -19(అక్షరం న్యూస్ )**

సోదరీసోదరుల ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పౌర్ణమిని సోమవారం ముస్తాబాద్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఇతర గ్రామాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి చేరుకున్నారు. సోమవారం ఉదయం కూడా రాఖీల దుకాణాల్లో అమ్మకాలు కొనసాగాయి.అక్కా చెల్లెల్లు, అన్నదమ్ముల ప్రేమానురాగాల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ రోజు అక్కా చెల్లెల్లు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తీనిపించుకొని ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు.రాఖీలు కట్టిన తమ అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు నూతన వస్త్రాలు, కానుకలు సమర్పించి ఆనవాయితీని చాటుకున్నారు





## బెల్లంపల్లిలో సినీ ఫక్కీలో 28 లక్షల రూపాయలు దొంగిలించిన నలుగురు నిందితుల అరెస్ట్.

**24 లక్షల రూపాయలు నగదు, 2-, బైకులు మరియు 4-సెల్ ఫోన్ లు స్వాధీనం**





**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 17 న ఉదయం 10:30 లకు బెల్లంపల్లి బజార్ మెయిన్ రోడ్ పక్కన గల సతేనా ఇడ్లి బండి కి చేరువలో నిలిపి ఉంచిన తెలుపు రంగు %ఝితీ దీ.చీశీ.ూ13జు+% 8100 మారుతి కారునుండి 28 లక్షల రూపాయలు గల బ్యాగ్ ని దొంగిలించిన కేసులో నిందితులను అరెస్టు చేశారు. నిందితులు సినీ పక్కిలో దొంగతనానికి పాల్పడగా పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు రామగుండము సిపి శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ఆదేశాల ప్రకారం మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్., పర్యవేక్షణలో, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య అధ్వర్యంలో నిందితులను పట్టుకోవడం కోసం నాలుగు ప్ర్యతేక మైన పోలీస్ టీం లను ఏర్పాటు చేసి నిందితులు ప్రయాణించిన మార్గాలలోని సిసి టివి ఫుటేజ్ లను పరిశిలించి వాటి ఆధారంగా ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి అట్టి కేసు లో నలుగురు నేరస్తులను పట్టుకోవడం జరిగింది. సిపి శ్రీనివాస్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు వ

లినిందితుల వివరాలు

1. పటాలవత్ దాసు, %ం/శీ% దస్రు ఏ దశరథ్, వయస్సు. 26 సంవత్సరాలు, కులం. %ూ%-లంబాడా, %ూఎఎ%. కార్ డ్రైవర్ %తీ/శీ% భరత్ నగర్ అత్తాపూర్ హైదరాబాద్. స్వంత గ్రామం : %జ%-568, గోరిగడ్డతండా, చిన్నరేవెల్లి బాలానగర్ మండలం, తిరుమల్ నగర్, మహబూబ్ నగర్

2. జోగు ఏ పోతలు శివ, %ూ/శీ% లేట్ దుర్గయ్య, వయస్సు. 25 సంవత్సరాలు, కులం. %దీజ%-తెనుగు, %ూఎఎ%. కారు డ్రైవర్ %తీ/శీ% కిషన్ బాగ్, పిల్లర్ నెం.143 దగ్గర అత్తాపూర్ హైదరాబాద్. . స్వంత గ్రామం : %ఎ.చీశీ%.6-11-131, న్యూ బలహీన వర్గాల కాలనీ శివరాంపల్లి %ఖ.ఎ%. రంగారెడ్డి, హైదరాబాద్

3. ముప్పూరు రాజు, %ం/శీ% నాగయ్య, వయస్సు. 24 సంవత్సరాలు, కులం. %ూజ%-మాదిగ, %ూఎఎ%. ప్రైవేట్ ఉద్యోగం %తీ/శీ% శివరాంపల్లి %ఖ.ఎ%. రంగారెడ్డి, హైదరాబాద్, . స్వంత గ్రామం : %ఎ.చీశీ%.4-122, వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగళ్ల గ్రామం

4. పండుగ రాజు, %ం/శీ% అశోక్, వయస్సు. 22 సంవత్సరాలు, కులం. %ూజ%-మేథార్, %ూఎఎ. ్రశీఝశీ తీ/శీ ఎ% నం. 1-4-2/1లో డెలివరీ బాయ్, కన్నాల బస్తీ, బెల్లంపల్లి, %తీ/శీ ఎ.చీూ%.4-6-90/1, రాంబాగ్ అత్తాపూర్ %ఖ.ఎ%. రంగారెడ్డి, సంగారెడ్డి మండలం బాదల్‌గావ్ గ్రామం

పట్లవాత్ దాసు అనే వ్యక్తి గతంలో ఫిర్యాది అయిన బిపిన్ కుమార్, హైదరాబద్ అనే వ్యాపారి వద్ద కార్ డ్రైవర్ గ పని చేసినాడు, అదే సమయంలో వారు కలెక్షన్ కోసం ఎక్కడెక్కడికి వెళ్తారు, డబ్బులు పెద్ద మొత్తం లో కలెక్షన్ చేస్తరు అనే విషయం తెలిసి డబ్బు దొంగలించి జీవితం లో త్వరగా స్థిర పడొచ్చు అనే దురుద్దేశ్యం తో తను డ్రైవర్ గా పని మానేసే ముందు పైన తెలిపిన కార్ యొక్క కీ యొక్క నకిలీ ని తయారు చేసుకుని, తనకు స్నేహితులైన మిగిలిన జోగు ఏ పోటలు శివ, ముప్పురు శివ మరియు పండుగ రాజు, ల తో కలిసి తేది 16.08.2024 నాడు కార్ హైదరాబాద్ నుండి బయలు దేరింది తెలుసుకుని అదే రోజు రాత్రి మంచిర్యాల లో కలెక్షన్ కి వచ్చిన వారు తరచు బస చేసే లాడ్జి కి దగ్గరలో గుడిలో రాత్రి కి ఉండి తెల్లవారి ఇద్దరిద్దరుగా రెండు బైక్ లలో విడిపోయి డబ్బులున్న కార్ ను వెంబడిస్తూ బెల్లంపల్లి లో టిఫిన్ సెంటర్ ముందు నిలిపి ఉంచగా శివ మరియు దాసు లు బైక్ పై హెల్మెట్ , మాస్క్ ధరించి వచ్చి వారివద్ద ఉన్న నకిలీ కీ ని ఉపయోగించి కార్లోంచి కలెక్షన్ డబ్బులున్న బ్యాగ్ ని దొంగలించుకుని పోయినారు. తరువాత వారు పాత బెల్లంపల్లి శివార్లలో గల అడవిలో తలదాచుకుని. ఈరోజు ఉదయం టిఫిన్ చేయడానికి మరియు పరిస్థితి ని బట్టి హైదరాబాద్ వెళ్ళిపోడానికి అని బెల్లంపల్లి కి వస్తుండగా, ప్రభుత్వ కళాశాల బెల్లంపల్లి బస్తి మూల వద్ద పోలీస్ వారు వాహనాల తనిఖి చేస్తుండగా డబ్బు బ్యాగులతో బైక్ ల పై వస్తు పట్టు బడ్డారు. పట్టు బడిన నలుగురు నిందితుల్లో దాసు అనే వ్యక్తి గతం లో ఓనర్ వద్ద డ్రైవర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున మిగిలిన ముగ్గురితో ప్లాన్ చేసికొని కార్ ని ఫాలో అయి దొంగతనం చెసినారు.

మొత్తంగా నలుగురి వద్ద నుండి చోరి సొత్తు-24 లక్షల రూపాయలు, 2-, బైకులు మరియు 4-సెల్ ఫోన్లలినిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యెయవహరించిన ల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, కానిస్టేబుల్ ఐ.మల్లేశం, మంచిర్యాల సిసిఎస్ కానిస్టేబుల్స్ సతీష్ మరియు శ్రీనివాస్ ను సిపి గారు క్యాష్ రివార్డ్ అందజేసి అభినందించారులి

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -19(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనమేని రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారైన జిల్లాల మల్లేష్ కు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిల ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరయ్యాయని, వారి ఆదేశాల మేరకు లబ్ధిదారుకు చెక్కు అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ తో పాటు లబ్ధిదారు పక్షాన ప్రత్యేక ధన్యవాదాల తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమేని రాజు, పెద్ది గారి శ్రీనివాస్ కేసుగాని చంద్రమౌళి, తోట ధర్మేందర్, మామిండ్ల ఆంజనేయు



# విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు అండదండలు ఏవీ !

దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది. ఎంతచదువు చదివినా అందుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదు. ఉపాధి అవకాశాలు కూడా దక్కడం లేదు. ఐతజదమేలా అన్నది ఇప్పుడు వేధిస్తున్న సమస్య. దీంతో యువతలో అనేకులు అమెరికా తదితర యూరప్ దేశాలు తరలి వెళుతున్నారు. విదేశాల్లో అవకాశాలు లేవన్న ప్రచారం జరుగుతున్నా.. పట్టించుకోకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఆకలి వారిని పరుగులు పెట్టిస్తోంది. బాధ్యతలు నిలువనీయడం లేదు. దీంతో అప్పులు చేసి విదేశాల్లో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు సంపాదించాలన్న పట్టుదలతో దేశం విడుతున్నారు. వీరికిచ్చే రుణాలు కూడా భారం అవుతు న్నాయి. ఈ క్రమంలో అమెరికా చదువుల..దాలర్ కలలు కల్లలవుతున్నాయి. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు దక్కకపోవడంతో చాలామంది అమెరికా తదితర దేశాలవైపు చూస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకుని..అక్కడే ఏదో ఉద్యోగం చేసుకుని స్థిరపడాలన్న కాంక్ష ఏటేటా పెరుగుతోంది. దీనికితోడు దేశంలో దారుణంగా పరిస్థితులు ఉంటున్నాయి. ఏటా దాదాపు రెండున్నర లక్షలమంది ఉన్నత చదువులకు అమెరికాకు వెళుతున్నట్లు తెలుస్తోంది. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందడం లేదు, బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడం లేదు. నిజానికి ఇది కూడా ఓ ప్రహసనంగా మారింది. ఫీజులకు అవసరమైన మొత్తాన్ని, ఇతరత్రా ఖర్చులను బ్యాంకులు నేరుగా ఇచ్చివుంటే విద్యార్థులకు బాధలు తప్పేవి. ప్రభుత్వ విధానాలు, బ్యాంకుల సక్రమంగా పనిచేసివుంటే.. బ్యాంకు రుణాల కోసం, చదువుల ఖర్చుల కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం వచ్చేది కాదు. ఈ విషయంలో కేంద్రం తీరు దారుణంగా ఉంది. విదేశాల్లో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఉదారంగా రుణాలు ఇచ్చే పథకాలు రావాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ పరంగా కొన్నైనా సాయం అందాలి. వారికి అమెరికా నిబంధనల మేరకు అవసరమైన ఆర్థిక సాయం, టెక్నికల్ సాయం అందాలి. సులువుగా అమెరికా వెళ్లి చదువుకుని వచ్చేలా చూడాలి. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఇకపోతే నానా తంటాలు పడి వీసా సంపాదించి ..అమెరికా లాంటి దేశాలకు వెళ్లే క్రమంలో అమెరికా వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ విధానాలు తెలుసుకోక పోవడం వల్ల చాలామంది మోసపోతు న్నారు. దీనికితోడు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిన కన్సల్టెంట్లు కూడా వీరి ఆత్రుతను సొమ్ముచేసుకుని సరైన గైడెన్స్ ఇవ్వడం లేదు. విదేశీ చదువుల కోసం ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకోవడం ఎన్నో రోజుల కష్టం.. వీసా వచ్చిందని విదేశాల్లో వాలిపోయినా, అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పలేక ఎయిర్‌పోర్టు నుంచే స్వదేశానికి తిరిగుటపా కట్టల్సి రావడం ఎంతగా కుంగదీస్తుందో అర్థం చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. విదేశాల్లో చదువులు,ఉద్యోగాలకోసం ఎన్నో కలలు కని, వాటిని సాకారం చేసుకొనేందుకు ఎంతో కష్టపడి తీరా అవకాశం లభించాక కొందరు చేజేతులా వాటిని కోల్పోతున్నారు. గతవారం అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో స్వదేశం రావాల్సిన దుస్థితి ఏర్పడింది. సాధారణంగా అమెరికాలో ప్రవేశించాక అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు విద్యార్థులను పేరు, తలిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, ఏ వర్సిటీలో ఏ కోర్సు చదవబోతున్నారు, ఎక్కడ ఉంటారు వంటివిషయాల్లో ఆరా తీస్తారు. ఆర్థిక స్థితిగతులు, ఆదాయ వనరులు, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటి వాటిపైనా ప్రశ్నలేసి ఆరా కూపీ లాగుతారు. అవసరమైతే అకౌంట్లు తీసి చూస్తారు. వాటికి ఓపికగా సమాధానాలు చెప్పాలి. ఈ నేపథ్యంలో అమెరికా వెళ్లే విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా కోసం ఎంతోకొంత రుణం తీసుకుని ఆ తరవాత బ్యాంకుల్లో బ్రోకర్ల ద్వారా డబ్బులు జమచేయడం...వీసా రాగానే బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడం వంటివి జరుగుతున్నాయి. అమెరికా వెళ్లేముందు ఫైనాన్షియల్ ప్రూఫ్స్, ఆథరైజేషన్ లెటర్లు, లోన్ డాక్యుమెంట్లు వంటివన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలి. తన వద్దలేవని చెప్పడంతో వెనక్కి పంపించారు. బ్యాంక్ నిల్వను చూపించని వారికి ఇదే పరిస్థితి తలెత్తింది. ఉన్నత విద్య కోసం అమెరికాకు క్యూ కడుతున్న ఇండియన్ స్టూడెంట్స్‌కు విద్యార్థులకు అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు ఇలా కూపీ లాగా షాక్ ఇస్తున్నారు. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేకపోవడం, సోషల్ మీడియా పోస్టులు, బ్యాంకు ఖాతా లావాదేవీలు కూడా ఇమ్మిగ్రేషన్ అధికారులు చెక్ చేస్తారని గుర్తించాలి. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో ఉంటే వెనక్కి పంపుతారని గుర్తించాలి. వివిధ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు లభించి వాటిలో చేరేందుకు వెళ్లినప్పటికీ ఇమ్మిగ్రేషన్ చెక్ చాలా ముఖ్యమని గుర్తించాలి. ఇమిగ్రేషన్ అధికారులు అడిగిన ప్రశ్నలకు కొందరు ఆంగ్లంలో సరిగా సమాధానాలు చెప్పగలగాలి. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సూటిగా చెప్పాలి. ఆగస్టు, సెప్టెంబరు నుంచి మొదలయ్యే ఫాల్ సీజన్‌కు వెళ్లే విద్యార్థులు అన్ని సక్రమంగా ప్రిపేర్ అయి ఉండాలి. వీసా మంజూరు కోసం ఎలాంటి తప్పుడు ధృవపత్రాలను సమర్పించకూడదు. అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉద్యోగం చేయకూడదు. అలాంటి విషయాలు కూడా ఎవరితోనూ చర్చించకూడదని సూచిస్తున్నారు. చదువుకునే వర్సిటీ, కోర్సు గురించి పూర్తి వివరాలు తెలుసుకుని సమాధానం చెప్పగలగాలి. అలాగే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించి, తక్కువ వడ్డీకి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అన్ని రకాల సహాయసహకారాలు ప్రభుత్వం నుంచి అందేలా చూడాలి.


# అత్యంత పిన్న వయసులో భారత ప్రధానిగా రాజీవ్

## దేశంలో నవతరం నాయకుడిగా గుర్తింపు
## నేడు రాజీవ్ జయంతి

న్యూఢిల్లీ,ఆగస్ట్19: 40 ఏళ్ళ వయసులో భారత యువ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ బహుశా ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఒకరు కావచ్చు.

1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధానమంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగాను ఆయన నిర్వర్తించాల్సి వచ్చింది. వ్యక్తిగత దుఃఖాన్ని, విచారాన్ని అణచుకొని జాతీయ బాధ్యతను ఎంతో హుందాగా, ఓర్పుగా తన భుజాలకు ఎత్తుకున్నారు. నెల రోజులపాటు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాజీవ్‌గాంధీ దేశంలోని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి అలుపు అలసట లేకుండా ప్రయాణించారు. అనేకచోట్ల 250 సభల్లో మాట్లాడారు. కోట్లాది మంది ప్రజలతో ముఖాముఖి జరిపారు. ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షిస్తూనే దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్ళడం ముఖ్యమైనదని రాజీవ్ పదేపదే చెబుతూండేవారు. దేశంలో తరం మార్పుకు సంకేతంగా రాజీవ్‌గాంధీ దేశ చరిత్రలోనే అతిపెద్ద మెజార్టీ సాధించారు. హత్యకు గురైన తన తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్‌సభ ఎన్నికలకు ఆదేశించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంతకుముందు 7 సార్లు జరిగిన ఎన్నికలలో కంటే అత్యధిక ఓట్లను సాధించింది. లోక్‌సభ సీట్లలో రికార్డుస్థాయిలో 401 సీట్లు గెలుచుకుంది. కోట్ల మంది భారతీయులకు నాయకునిగా అటువంటి శుభారంభం చేయడం అది ఎటువంటి పరిస్థితి అయినా చెప్పుకోదగిందే. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే రాజీవ్‌గాంధీ పూర్తిగా రాజకీయ కుటుంబానికి చెందినవారు అయినప్పటికీ ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం, స్వాతంత్ర ఉద్యమంలోను, ఆ తరువాత 4 తరాలపాటు భారతదేశానికి సేవలు అందించిన రాజకీయ కుటుంబానికి చెందిన రాజీవ్‌గాంధీ అనివార్య

పరిస్థితుల్లోనే రాజకీయ ప్రవేశం చేశారు. రాజీవ్‌గాంధీ 1944 ఆగస్టు 20 బొంబేలో జన్మించారు. భారతదేశం స్వాతంత్యం÷–ర సాధించేనాటికి ఆయన తాత ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు. ఆయన తల్లిదండ్రులు లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. తండ్రి ఫిరోజ్ గాంధీ పార్లమెంటు సభ్యుడు అయ్యారు. నిర్భయంగా కష్టపడి పనిచేసే పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నారు. రాజీవ్‌గాంధీ తన బాల్యాన్ని తాతగారితో కలసి తీన్‌మూర్తి హౌస్‌లో గడిపారు. అక్కడ ఇంధిరాగాంధీ ప్రధానమంత్రి సహాయకురాలిగా పనిచేశారు. డెహ్రాడూన్‌లోని వెల్హామ్ ప్రెప్ స్కూల్‌కు కొద్దికాలంపాటు వెళ్ళిన రాజీవ్‌గాంధీ తరువాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్‌కు మారారు. అక్కడ ఆయన అనేక మందితో ప్రగాఢ మైత్రిని పెంపొందించుకున్నారు. చిన్నతమ్ముడు సంజయ్‌గాంధీ కూడా ఆయనతో కలిశారు. స్కూల్ చదువు పూర్తయిన తరువాత రాజీవ్‌గాంధీ కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే త్వరలోనే లండన్‌లోని ఇంపీరియల్ కాలేజ్‌కి మారారు. అక్కడ మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు. రాజకీయాలను జీవిత వ్యాపకంగా మలచు కోవాలని ఆయన ఎప్పుడూ అనుకోలేదు. ఆసక్తి కూడా చూపలేదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి ఆయన పట్టించుకునేవారు కాదు. అయితే సంగీతాన్ని ఇష్టపడేవారు. వెస్ట్రన్, హిందూస్థానీ శాస్త్రీయ సంగీతంతోపాటు ఆధునిక సంగీతాన్ని కూడా ఇష్టపడేవారు. రాజీవ్ ఆసక్తి కనబబరిచే ఇతర అంశాల్లో ఫొటోగ్రఫీ, అమెచ్యూర్ రేడియో ముఖ్యమైనవి.



కాగా, రాజీవ్‌కు అత్యంత ఇష్టమైనవి గాల్లో ప్రయాణించడం. ఇంగ్లండ్ నుంచి తిరిగివచ్చిన వెంటనే ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకోవడానికి వెళ్ళారు. అనతికాలంలోనే దేశీ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్‌లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయంలో ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ మహిళ సోనియా మైనోతో ఆయనకు పరిచయమయింది. 1968లో ఢిల్లీలో వారు ఇద్దరూ పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలసి వారు ఢిల్లీలో ఇందిరాగాంధీ ఇంట్లో నివాసం ఉన్నారు. చుట్టూ రాజకీయ కోలాహలం ఉన్నప్పటికీ వారిది మాత్రం పూర్తిగా వ్యక్తిగత జీవితం. కానీ, 1980లో సోదరుడు సంజయ్‌గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో పరిస్థితి మారింది. అప్పట్లో అంతర్గతంగా, బహిర్గతంగా అనేక సవాళ్ళు చుట్టుముట్టిన పరిస్థితుల్లో తల్లికి చేయూతను ఇవ్వడానికి రాజకీయాల్లో చేరవలసిందిగా రాజీవ్‌గాంధీపై వత్తిడి పెరిగింది. మొదట్లో వీటిని ప్రతిఘటించినప్పటికీ తరువాత తల వొగ్గక తప్పలేదు. తమ్ముని మృతి కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రాజీవ్‌గాంధీ గెలుపొందారు. 1982 నవంబర్‌లో భారత్ ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇచ్చినపుడు అంతకు చాలా సంవత్సరాల ముందు జరిగిన ఒప్పందానికి కట్టుబడి స్టేడియంలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమాన్ని రాజీవ్‌గాంధీ విజయవంతంగా పూర్తిచేశారు. వీటి పని సకాలంలో పూర్తయ్యేలా చూసే బాధ్యతను రాజీవ్‌గాంధీకి అప్పగించారు. ఈ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తిచేయడం ద్వారా రాజీవ్‌గాంధీ తన సామర్థ్యాన్ని, సమన్వయ స్ఫూర్తిని చాటుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే పక్రియను తన భుజస్కందాలపై వేసుకున్నారు. ఆ తరువాత కాలంలో అనేక పరీక్షా సమయాల్లో రాజీవ్‌గాంధీ శక్తి సామర్థ్యాలు, ప్రజ్ఞాపాటవాలు బయటపడుతూ వచ్చాయి.

# ఆర్టీసీ బస్సులోనే ప్రసవం

## డెలివరీలో సహాయం చేసిన కండక్టర్
## అభినందించిన ఎండి సజ్జన్నార్

గద్వాల,ఆగస్ట్19:

తాను గర్భిణీ అని తెలిసినా... డెలివరీ టైం దగ్గర పడిందని తెలిసినా సోదరుడికి రాఖీ కట్టేందుకు ఓ సోదరి వెళ్తూ మార్గ మధ్యలోనే ప్రసవించారు. ఆర్టీసీ బస్‌లో ప్రసవ నొప్పులు రాగానే ఆమెను బస్సులో ప్రసవం చేశారు. సోదరుడికి రాఖీ కట్టేందుకు బయల్దేరిన నిండు చూలాలు.. బస్సులోనే ప్రసవించింది. సదరు బస్సులో లేడీ కండక్టర్‌తో పాటు ఓ నర్సు అందుబాటులో ఉండటంతో ఆమెకు దగ్గరుండి డెలివరీ చేయించారు. గద్వాల్ నుంచి వనపర్తి వెళ్లే ఆర్టీసీ బస్సులో ఈ ఘటన చోటు చేసుకుంది. గద్వాల డిపోనకు చెందిన గద్వాల–వనపర్తి రూట్ పల్లె వెలుగు బస్సులో సోమవారం ఉదయం సంధ్య అనే గర్భిణి తన సోదరులకు రాఖీ కట్టేందుకు వనపర్తికి వెళ్తున్నారు. బస్సు నాచహల్లి సమీపంలోకి రాగానే ఆమెకు పురిటినొప్పులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన మహిళా కండక్టర్ భారతి బస్సును ఆపించారు. అదే బస్సులో ఉన్న ఒక నర్సు సాయంతో గర్భిణికి పురుడు పోశారు. సంధ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. 108 అంబులెన్స్‌ను పిలిచి తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. రాఖీ పండుగ నాడు బస్సులో డెలివరీ చేసి ఒక మహిళా కండక్టర్‌ను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రశంసించారు. మానవత్వం చాటుకున్నారని కితాబు ఇచ్చారు. జరిగిన విషయాన్ని ఎక్స్ వేదికగా వివరించారు. 'రక్షాబంధన్ రోజున బస్సులో గర్భిణికి పురుడు పోసిన కండక్టర్ భారతికి ఆర్టీసీ యాజమాన్యం తరపున అభినందనలు తెలిపారు. తాను సమయస్ఫూర్తితో వ్యవహారించి నర్సు సాయంతో సకాలంలో పురుడుపోయడం వల్లే తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతూనే.. సామాజిక బాధ్యతగా సేవాస్ఫూర్తిని ఆర్టీసీ ఉద్యోగులు చాటుతుండటం గొప్ప విషయం.' అని సజ్జనార్ అన్నారు.



2

## ప్రధాని మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.. రక్షా బంధన్ ను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరంద్రమోడీకి చిన్నారులు రాఖీ కట్టారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా మాట్లాడారు.. వారితో కలిసి సరదాగా పండుగను జరుపుకున్నారు. ప్రధాని మోడీకి చిన్నారులు రంగు రంగుల రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ప్రధాని మోడీ.. రాఖీ వేడుకలకు సంబంధించిన చిత్రాలను, వీడియోలను ఎక్స్ లో షేర్ చేశారు.. తన యువ స్నేహితులతో కలిసి రక్షా బంధన్‌ని జరుపుకున్నందుకు సంతోషంగా ఉందంటూ.. ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.



## విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి
### బట్టలు ఆరేస్తుండగా దుర్ఘటన





ఖమ్మం,ఆగస్టు19: పండుగపూట విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం బస్వాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. బస్వాపురం గ్రామానికి చెందిన బానోతు శ్రీను(42), షమీన(40)లు దాదాపు 20 ఏళ్ల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్నారు. అన్యోన్యంగా సాగిపోతున్న వారి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె ప్రియాంక జన్మించింది. భార్యాభర్తలిద్దరూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే ఉదయం బట్టలు ఉతికిన షమీన ఇంటి ముందున్న ఇనుప తీగపై ఆరేస్తుండగా.. ఆ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌తో అక్కడికక్కడే పడిపోయింది. అదే సమయంలో వారి ఇంటికి వచ్చిన ఓ వ్యక్తి షమీన కిందపడి ఉండటాన్ని గమనించి ఇంట్లో ఉన్న ఆమె భర్త శ్రీనుకు చెప్పాడు. కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న షమీన అప్పుడప్పుడు స్పృహతప్పి పడిపోతూ ఉండేది. అలాగే పడిపోయిందను కున్న శ్రీను తన భార్యను లేపేందుకు యత్నించాడు. దీంతో అతడికి కూడా విద్యుత్ షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. దీనిని గమనించిన శ్రీను స్నేహితుడు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆ దంపతులను వెంటనే ఇల్లెందు ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రాఖీ పౌర్ణమి రోజు భార్యభర్తలిద్దరూ ప్రమాదవశాత్తు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుమార్తె ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రాజారాం తెలిపారు.

## ఆలయాలకు శ్రావణశోభ
### గోదావరి తీరాల్లో భక్తుల సందడి

కరీంనగర్,ఆగస్ట్19: శ్రావణ మాసం సోమవారం సందర్భంగా గోదావరి తీరంలో భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చేయించారు. వేములవాడ మొదలుకుని ధర్మపురి, కాళేశ్వరం, బాసర తదితర క్షేత్రాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. కాళేశ్వరంలో గోదావరి స్నానాలు చేసిన భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. ధర్మపురిలో కూడా గోదావరి స్నానాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గోదావరి కళకళలాడుతండడంతో ప్రజలు భారీగా తరలి వచ్చారు. బాసరలో కూడా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేములవాడలో భారీగా భక్తులు తరలివచ్చారు. గుండంలో స్నానాలు ఆచరించి కోడె మొక్కులు తీర్చుకున్నారు. ఇకపోతే కోటిలింగాల గోదావరి తీరం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేశారు. ఆలయంలోని శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల దుర్గామాత ఆలయం భక్తులతో సందడి నెలకొన్నది. వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శుక్రవారం అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏడుపాయల్లో ఎలాంటి ఘటనలు

చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు చేపట్టారు. చిట్కుల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం సమీపంలో ఉన్న మంజీరానదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై రాహుల్ వ్యాఖ్యలు
### అవగాహన లేదని ఖ్యలని కొట్టిపారవేత
### ఘాటుగా స్పందించిన కేంద్రమంత్రి మేఘవాల్

న్యూఢిల్లీ,ఆగస్ట్19: లేటరల్ ఎంట్రీ ద్వారా రిజర్వేషన్లకు మోదీ సర్కార్ తూట్లు పొడుస్తున్నదని విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో విపక్ష నేతని, ఆయన రాజ్యాంగ పదవిలో ఉన్నారని, బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదని ఆక్షేపించారు. లేటరల్ ఎంట్రీ ద్వారా ఆరెస్సెస్ వ్యక్తులను ఉన్నత పదవుల్లో నియమిస్తారని రాహుల్ గాంధీ చెప్పడం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సైతం లేటరల్ ఎంట్రీలో భాగమేనని గుర్తుచేశారు. 1976లో మీరు ఆయనను నేరుగా ఫైనాన్షియల్ సెక్రటరీగా ఎలా నియమించారని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ కూడా లేటరల్ ఎంట్రీలో భాగమేనని అన్నారు. ఇలాంటి వందలాది ఉదాహరణలు కనిపిస్తాయని, లేటరల్ ఎంట్రీని తీసుకొచ్చిందే మీరని రాహుల్‌ను ఉద్దేశించి కేంద్ర మంత్రి పేర్కొన్నారు. లేటరల్ ఎంట్రీని మీరు ప్రారంభిస్తే దాన్ని మోదీ క్రమబద్ధీకరణ చేశారని చెప్పారు. 2005లో పరిపాలనా సంస్కరణల కమిషన్ ఏర్పాటైందని, దాని నివేదిక బయటకువచ్చిందని తెలిపారు. 2005 నుంచి యూపీఏ అధికారంలో ఉందని గుర్తుచేశారు. తాము రిజర్వేషన్లకు చరమగీతం పాడతామని చెబుతున్నారని, అసలు మీరు ఎప్పుడు నియామకాలు చేపట్టారని మీరు ఏం చేశారని కేంద్ర మంత్రి నిలదీశారు. కాంగ్రెస్‌కు హఠాత్తుగా ఓబీసీలపై ప్రేమ పెరిగిపోయిందని ఎద్దేవా చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ స్వయంగా తాను ఓబీసీ రిజర్వేషన్‌కు వ్యతిరేకమని చెప్పారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓబీసీలపై ప్రేమ పుట్టుకొచ్చిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులను కాంగ్రెస్ తప్పుదారిపట్టిస్తోందని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దుయ్యబట్టారు.

## రూ.5వేల కోట్లతో 120 గురుకుల పాఠశాల భవనాలు
### స్థలాల ఎంపి..డిజైన్లు పూర్తి చేయాలి
### అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,ఆగస్ట్19: తెలంగాణ వ్యాప్తంగా ఈ ఏడాది రూ.5వేల కోట్లతో 30 ప్రాంతాల్లో 120 గురుకుల పాఠశాల భవనాలు నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సమీకృత గురుకుల సముదాయాల కోసం నియోజకవర్గాల్లో స్థలాలు, డిజైన్ల ఎంపిక వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. గురుకులాల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు, పట్టణాల్లో 10 నుంచి 15 ఎకరాల భూమి సేకరించాలన్నారు. గురుకులాల్లో అవసరమైన సదుపాయాలపై ఈ నెల 29లోగా నివేదిక సమర్పించాలని విద్యాశాఖను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందించారు. పెండింగులో స్కాలర్‌షిప్ బకాయిల జాబితా ఇవ్వాలని అధికారులకు తెలిపారు. నిర్ణీత గడువులోగా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారులదేనని చెప్పారు.



# అంతా కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి

**బాగా పనిచేసే వాతావరణం కల్పించడం కోసమే పదోన్నతులు...**
**ఎస్పీడీసీఎల్ లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**





మనం అందరం కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్పీడీసీఎల్ లో పదోన్నతులు పొందిన అధికారులు,ఉద్యోగులు డిప్యూటీ సీఎం,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లును పెద్ద ఎత్తున అభినందించగా ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం,రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం ఆ మార్పు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రానికి ఫలితం ఉంటుంది అన్నారు. లేకపోతే కోరి తెచ్చుకున్న కొత్త రాష్ట్రంలో న్యాయం చేయలేని వారిగా నిలబడిపోతాం అన్నారు. గత ఏడు, ఏడున్నర సంవత్సరాలుగా పదోన్నతులు లేకుండా ఎదురుచూస్తున్న విద్యుత్ ఉద్యోగులందరినీ ప్రజా ప్రభుత్వం గుర్తించి పదోన్నతుని ఇవ్వాలని నేను, సీఎం, మంత్రిమండలి సభ్యులు నిర్ణయించామని తెలిపారు. మీరంతా కూడా ఈ రాష్ట్రం నాది, ఈ ప్రభుత్వం నాది, ఈ రాష్ట్ర ప్రజలు నా వాళ్ళు, వాళ్ల సేవ కోసమే నేను నియమించబడ్డానని మీరంతా భావించాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఉద్యోగులు అధికారులు బాగా పనిచేసే వాతావరణ కల్పించడం కోసం పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆలోచనలను అమలు చేసే క్రమంలో కింది స్థాయి వరకు ఉద్యోగులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. మీ కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది, మీరు ప్రజల కష్టసుఖాల్లో భాగం కావాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు పెట్టే ప్రతి సంతకం, తీసుకునే ప్రతి నిర్ణయం, చేసే ప్రతి పని సామాన్యునికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. మీ పనిలో మానవీయకోణం ఉండాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం ఇదే తరహా ప్రోత్సాహాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్న అందరిని సంప్రదించి తీసుకుంటుంది.. టీం స్పిరిట్ తో ముందుకు పోవాలని అన్నారు. పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. మీ పిల్లలు బాగా చదువుకోవాలని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు

**కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందించిన జస్టిస్ చంద్ర కుమార్...**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**



ఖమ్మం : ఖానాపురం హవేలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిగా రిటైర్ అయిన జస్టిస్ చంద్ర కుమార్ తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యను చేసుకున్నటువంటి కుటుంబాలను పరామర్శించి వారి స్థితిగతులు తెలుసుకొని వారికి ఒక పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడంతో పాటు వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతూ రైతాంగానికి అండగా నేనున్నాను మీకు అనే భరోసాగా మీ సమస్యలను నేను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని తెలంగాణ రాష్ట్ర అంతటా పర్యటిస్తూ ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్న 360 మంది రైతు కుటుంబాలను కలిసి వారిని పరామర్శించి పదివేల రూపాయలు అర్థిక సహాయాన్ని ఇవ్వడం జరిగినది అని అన్నారు . కౌలు రైతులకు ప్రత్యేకమైన చట్టం తయారు చేయాలని రైతుబంధు వాళ్లకు వర్తించేలా లేనియెడల వారి కొరకు ప్రత్యేకమైన పథకం నిర్వహించి ఈ ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు , మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు మందారామారావు , తదిరులు పాల్గొన్నారు .

# జీవితంలో ఎప్పుడు నిరుత్సాహ పడొద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**

జీవితంలో ఎప్పుడు నిరుత్సాహ పడొద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం స్థానిక లెనిన్ నగర్ లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలసదనంలోని బాలికలు కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ముఖాముఖిగా బాలికలతో ముచ్చటించిన కలెక్టర్, వారితో ఒక అన్నగా భావించి, ఏ ఏ సమస్యలు ఉన్నాయో చెప్పాలన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని, బాలికలతో వేడుకలు చేసుకున్నారు. బాలసదానంలోని బాలికలు ఈ సందర్భంగా కలెక్టర్ కు రాఖీలు కట్టారు. కలెక్టర్ బాలికలకు కొత్త బట్టలు, మిఠాయిలు అందించారు. బాలికలకు కావాల్సిన విద్యా సామాగ్రిని కలెక్టర్ పంపిణీ చేశారు. బాలసదానంలో తల్లిదండ్రులు లేక తల్లి/తండ్రి కోల్పోయిన బాలికలు 31 మంది వసతి పొందుతున్నట్లు కలెక్టర్ అన్నారు. అనాథలయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. దశరా సెలవుల్లో బాలికలను వండర్ లా, రామోజీ ఫిలిం సిటీకి విహారానికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చదువుతోనే సమాజంలో గౌరవం, స్థానం లభిస్తుందని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ బాలికలకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులతో రాఖీ పండగ జరుపుకున్న పోలీసులు.

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -19(అక్షరం న్యూస్ )**



రాఖీ పండగను పురస్కరించుకుని సోమవారం ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు విద్యార్థుల సమక్షంలో రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు రాఖీ వేడుకలు జరిపారు.లిఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటూ మీ రక్షణయే పోలీస్ ప్రథమ బాధ్యత అని,సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకొని పురుషుల నుండి రక్షణ తీసుకునే స్థాయి నుండి పురుషులను రక్షించే స్థాయి మహిళలకు ఎదగాలని ఆకాక్షించారు. “రక్ష బంధన్” సందర్భంగా విద్యార్థినిలతో కళాశాలను సందర్శించి రాఖీ పండుగ సందర్భంగా ఇంటికి పోలేదని బాధపడవద్దని, నేను పోలీస్ అధికారి స్థాయిలో రాలేదని మీ అందరికి ఒక అన్నగా మీ దగ్గరకు వచ్చున్నని అక్కచెల్లెళ్ల స్థానంలో మీరు అందరూ నాకు రాఖీ కట్టాలని నేను మీకు రక్షగా ఉంటానని అన్నారు. తోబుట్టువుల మధ్య అన్యోన్యతను ఇనుమడింపజేసే రక్షాబంధన్‌ను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ అని వివరించారు. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ , మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని పండుగ విశిష్టతను తెలియజేశారు. ఆడబిడ్డల రక్షణకు తెలంగాణ పోలీస్ నిరంతరం కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎస్సై పోలీస్ సిబ్బంది విద్యార్థినులతో రాఖీ కట్టించుకొని ఒకరికోఆరు స్వీట్స్ తినిపించుకున్నరు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

**ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో**

# ఘనంగా నూలు పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**





ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూలు పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హాజరై మహిళలకు మరియు పురుషులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం పురహితులు చే వేదమంత్రాల ఉచ్చరణతో పురుషులకు నూతన జంజదారణ నిర్వహించారు . ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాబోయే రోజుల్లో డివిజన్ల వారీగా ఈ కార్యక్రమాన్ని కుల బంధువులు చేపట్టాలని నిర్ణయించారు . అందరం ఇలా వేడుక చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు ఉద్యోగ విభాగ అధ్యక్షులు రచ్చ శ్రీను , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీను , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్షులు దుస్స సత్యనారాయణ , యువజన అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , గుడ్ల వీరభద్రమ్, పారుపల్లి సత్యనారాయణ , మహిళా విభాగం అధ్యక్షురాలు గడ్డం సునీత , కార్యదర్శి సంధ్య రాణి , ఉమ , లక్ష్మీ , కమర్థపు గోపాల్ రావు , పంతంగి అశోక్ , గుర్రం కవి , బండారు చిన్న కనకయ్య , రమణ , యలగందుల సత్యనారాయణ , డి.శ్రీను , జివిఆర్ తదితరులు పాల్గొన్నారు .

# భాగ్యనగర్ విప్ర సంఘ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 19/ అక్షరం న్యూస్ :**

శ్రావణమాసం పూర్ణిమ సందర్భంగా సోమవారం శ్రవణ నక్షత్రంలో భాగ్యనగర్ విప్ర సంఘం ఆధ్వర్యంలో శుక్ల యజుర్వేదీయ బ్రాహ్మణులు కలిసి గాయత్రీ మాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటేదాన్లోని వెంకటేశ్వర ఆలయం సమక్షంలో ఉన్న పుష్కరిణి కుండ్లో వేధ పండితులు మంత్రోచారణాలతో స్నానం చేసి సంధ్యావందనం చేశారు. అనంతరం యజ్ఞోపవీత పూజలు చేసి ఒకరికొకరు యజ్ఞోపవీత దానం చేసి ఆశీర్వాదాలు పొందారు. గత 32 ఏళ్లుగా ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు రాకేష్ శర్మ, పండిత్ శశికాంత్ శర్మలు తెలిపారు. ఈ పూజల్లో పండిత్ పురుషోత్తమ శాస్త్రీ, జగదీష్ ప్రసాద్ శర్మ, నవల్ కిషోర్ శర్మ, నమో నారాయణ శర్మ, ప్రేమ్కాంతశర్మ, సురేష్ శర్మ, రాజేష్ శర్మ, లక్ష్మినారాయణశర్మ, నందకిషోర్ శర్మ, ధర్మరాజ్ శర్మతో పాటు 50 మందికిపైగా బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు...

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**



రాఖీ పౌర్ణమిపర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా పట్టణంలో మున్సిపాలిటీలో మండలంలో గ్రామాలలో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టారు. ఆడబిడ్డలు తమ పుట్టింటికి చేరుకుని రక్తంపంచుకు పుట్టిన సోదరులకు రాఖీలు కట్టి బహుమతులు అందుకునారు అలాగే వారి ఆశీర్వచానలు పొందారు. రాఖీలు కట్టి వారి ఆనందాన్ని సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, రాఖీ పండగ అమ్మాయిలను నువ్వు గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందని ఉండ్రు వరలక్ష్మి తెలిపారు . మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి ప్రతి అడపడుచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ పండగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో.. అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. “ ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరేగే అవకాశం ఇద్దాం.. ఎదగనిద్దాం ” అంటూ అందరికీ రాఖి పండగ శుభాకాంక్షలు తెలిపారు.... తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ తన నివాసము నందు చెల్లెలు పార్వతి బాయి చిట్టి బాయి అన్నయ్యకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి, ఆశీర్వదించారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసిన ఎంపీ డాక్టర్ కావ్య

### గాయపడిన వ్యక్తిని సకాలంలో ఆస్పత్రికి తరలింపు





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 19:**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మానవత్వాన్ని చాటుకున్న సంఘటన వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని నిడిగొండ బ్రిడ్జి సమిపంలో యూ–టర్న్ వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. నిడిగొండ గ్రామానికి చెందిన బిర్రు అనిల్ కుమార్ మోటారు సైకిల్ పై ఇంటికి వెళ్తున్న క్రమంలో యూ–టర్న్ వద్ద జనగామ నుండి హన్మకొండకు వెళ్తున్న కారు ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఘటనలో గాయపడిన అనిల్ కుమార్ రోడ్డుపైన పడిపోయి ఇబ్బంది పడుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుండి హన్మకొండకు వెళ్తున్న వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య రోడ్డుపైన గాయపడి ఉన్న అనిల్ కుమారు ను చూసి తక్షణమే స్పందించి కారు ఆపి దిగి గాయాలతో భాదపడుతున్న అతడికి కడియం కావ్య వైద్యురాలు కావడంతో ప్రథమ చికిత్స అందించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ డి.నరేష్ అంబులెన్స్ ద్వారా గాయపడిన అనిల్ కుమార్ ను జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కృ తజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రక్షాబంధన్

### ఆనందోత్సవాల మధ్య రాఖీ పండుగ
### సోదరులకు రాఖీ కట్టిన అక్కా చెల్లెళ్లు
### కానుకలిచ్చిదీవెనలుపొందినఅన్న దమ్ములు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 19/అక్షరం న్యూస్:**
రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్ర జలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని అన్న తమ్ముళ్లకు రాఖీలుకట్టి మిఠాయిలు తినిపించారు సోదరులు తమ తోబుట్టువు లకు కట్న కానుకలిచ్చి దీవెనలు పొందారు ఆడపడుచుల రాకతో గ్రామాల్లోని ప్రతిఇ ల్లు కలకలలాడింది కాగా రాఖీ పౌర్ణమినీ పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులు ప్ర త్యేక పూజలు నిర్వహించారు వివిధ రకా ల ఆకృతులు వెండి బంగారు ఆభరణాల తో పాటు రంగురంగుల రాఖీలను తోడబు ట్టిన వారికి పెట్టి మంగళ హారతితో ఆశీర్వ దించారు ఈ సందర్భంగా పట్టణంలోని రా ఖి స్వీట్ల దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి

## ముస్తాబాద్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ ఆగస్ట్ -19(అక్షరం న్యూస్ )**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో క్రేజీ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కెమెరా సృష్టిలూయిస్ కర్త మాండ్ డాగురె చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఫోటోగ్రాఫర్లు ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఫోటో గ్రాఫర్లు మాట్లాడుతూ పుట్టుక నుండి చావు వరకు ఫోటో ప్రాముఖ్యత సమాజంలో ఎంతో ఉందన్నారు.ఫోటో వృత్తిలో ఉన్న యజమానులను ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలన్నారుఈ కార్యక్రమం లో క్రేజీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గున్నాల రాజు . దుబ్బాక రాజు, కాసోడి రమేష్, నక్క ప్రశాంత్, రంజాన్ నరేష్, గన్నె ఆంజనేయులు పాల్గొన్నారు...

## కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 19/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని బిందర్ లో భవన నిర్మాణరంగాల కార్మి కులకు సోమవారం ఉచిత రక్తపరీక్షలు ని ర్వహించారు ఈరోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరములో20 మంది కార్మికులకు ర క్త పరీక్షలునిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు భవననిర్మాణ రంగాలకార్మిక సం క్షేమ మండలిశాఖ రాష్ట్రప్రభుత్వం సంయు క్తంగా అందిస్తున్న ఈ సదుపాయానికి ప్రతి ఒక్క భవన నిర్మాణరంగాల కార్మికులతో పాటు ఇతర కార్మికులు కూడా సద్వినియో గం చేసుకోవాలని వారు సూచించారు ఈ పరీక్షల ద్వారా కార్మికులకుఎటువంటి సమ స్యలున్న సంక్షేమమండలి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికులకుకావలసినవై ద్య సదుపాయాలను అందించడం జరుగు తుందని తెలిపారు త్వరలోనే ఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపా రుఈకార్యక్రమంలో నాయకులు అబ్దుల్?రజాక్ ధ్యానబోయిన శ్యామ్ మహమ్మద్ ఖాలేధ్ మహమ్మద్ ఖలీల్ గోపాల్ రెడ్డి రా మ్మోహన్ రావు నారాయణ మేస్త్రి శివాజీ త దితరులు భవన నిర్మాణరంగాలకార్మికులు పాల్గొన్నారు

# షరతులు లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి..

### రైతు రుణమాఫీ అమలులో వ్యవసాయ శాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కు అందిన...
### 31 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేయాలి... వైరా లో రైతులు నిరసన తహశీల్దార్ కి వినతి..



**ఖమ్మం/వైరా ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**
వైరా:–రాష్ట్రంలో రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ పథకం అమలులో వ్యవసాయ శాఖ గుర్తించిన 31 సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని సోమవారం వైరాలో రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆలోపు తక్కువ రుణాలు ఉన్న రైతులు తిరిగి రుణాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల తర్వాత మాట మార్చి రుణమాఫీకి అనేక నిబంధనలు విధించి ఏభై శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేకుండా చేశారు అని అన్నారు.షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నట్లుగా రెండు లక్షల పైబడి రుణాలు ఉన్న రైతులు రెండు లక్షల పైన ఉన్న సొమ్ము బ్యాంకులకు చెల్లించిన తర్వాతే రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులపై భారమేయటమేనని ఇప్పటికే విత్తనాలు ఎరువులు పురుగుమందులు కూలీల ఖర్చుల కోసం ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడి రైతులు అధిక వడ్డీలకు తెచ్చి బ్యాంకు రుణాల కోసం చెల్లింపు చేసిన రుణమాఫీ రాక ఎదురుచూస్తున్నారని అన్నారు. తుది విడత రుణమాఫీ తేదీ బహిరంగంగా ప్రకటించాలని అన్నారు. కొందరు బ్యాంకు ఎకౌంట్లు నెంబర్లకు ఇతరుల యొక్క ఆధార్ అనుసంధానం చేసి రుణమాఫీ వర్తించకుండా చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఆధారంగా కుటుంబాలను గుర్తించే అవకాశం ఉందని ఈ పది సంవత్సరాల కాలంలో వివాహాలు చేసుకుని వేరుగా ఉంటున్న కుటుంబాలను వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖల ద్వారా గుర్తించే అవకాశం ఉన్నప్పటికీ కాలయాపన చేసి రుణమాఫీ ఆలస్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు రుణమాఫీ కాకుండానే సాగు జీవం రైతుకు ఊతం వైరా సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని ప్రకటించడంతో రుణమాఫీ కానీ లక్షల మంది రైతులు ఆందోళన గురయ్యారని అన్నారు. సంపూర్ణ రుణమాఫీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు బొంతు రాంబాబు కట్టా కృష్ణ అర్జున్ రావు, ముల్లపాటి సీతారాములు, తోట నాగేశ్వరరావు, మద్దెల రవి, ధనియాకుల వేణు, వనమా విశ్వేశ్వర రావు,అప్పం సురేష్ భట్టు భద్రయ్య, మాదినేని ప్రసాద్,సురేష్, కొప్పుల వెంకటేశ్వరరావు, చింత నిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, హరి వెంకటేశ్వరరావు, గారపాటి అశోక్, పైడిపల్లి సాంబశివరావు కురుగుంట్ల శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాసరావు, గొల్లపూడి ప్రకాశరావు, సంక్రాంతి పురుషోత్తం, మాదపాటి మల్లిఖార్జున్, అమరనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు రాజా బాబు, పాసంగులపాటి చలపతిరావు, చిత్తారు మురళి, బాజ్జోజ్ రమణ, తూము కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల స్థల సేకరణ, డిజైన్స్ త్వరగా పూర్తి చేయాలి..

### రూ.5 వేల కోట్లతో 30 ప్రదేశాల్లో 120 గురుకుల పాఠశాలల నిర్మాణం..
### హాస్టల్లో చదివే ప్రతి విద్యార్థి మంచం పైనే పడుకోవాలి...–విద్యార్థుల వసతులు కల్పనపై ఈ నెల 29 లోగా చెక్ లిస్టు తయారు చేసి ఇవ్వండి..
### ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారుల దే..
### పెద్దాపూర్ పాఠశాల విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించండి ..
### గురుకుల పాఠశాలల ఉన్నత అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి..
### సమీక్ష సమావేశానికి హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ...



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**
ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్ భవనాల నిర్మాణాల కోసం ఆయా నియోజకవర్గాల్లో కావలసిన స్థలాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని స్థలాన్ని సేకరించి డిజైన్స్ వేయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ వార్షిక సంవత్సరం రూ. 5 వేల కోట్లతో 30 కాంప్లెక్స్ లో 120 గురుకుల పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టడానికి కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని సూచించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలల ఉన్నత అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులను తెలంగాణ మరియు దేశ సంపదగా భావిస్తున్నదని చెప్పారు. మానవ వనరులను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవడానికి ఈ బడ్జెట్ లో విద్య కు పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని అందుకు తగ్గట్టుగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు పట్టణ ప్రాంతాల్లో 10 నుంచి 15 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలన్నారు. 8 నెలల్లో ఈ భవనాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 100% అడ్మిషన్లు పూర్తి చేయాలన్నారు.

ప్రతి విద్యార్థి మంచం పైనే పడుకోవాలి..ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచం పైనే పడుకోవాలని తాము నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 1029 ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఇప్పటి వరకు మంచాలు, బెడ్స్, బెడ్ షీట్స్ ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత మందికి ఇవి కావాలి అనే జాబితాను త్వరగా తయారు చేసి తనకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదనలు పంపిన తర్వాత పరిశీలించి వాటిని కొనుగోలు చేయడానికి కావలసిన నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా ప్రతి గురుకుల పాఠశాల తో పాటు ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా టాయిలెట్స్ బాత్రూమ్స్ రన్నింగ్ వాటర్ ఎలక్ట్రిసిటీ, వసతి గదులకు డోర్స్, విండోస్ ఉండాలని విండోస్ నుంచి లోపలికి దోమలు రాకుండా ఉండడానికి కచ్చితంగా మెష్ జాలీ ఏర్పాటు చేయాలన్నారు. వీటన్నిటిని క్రోడీకరిస్తూ విద్యార్థుల సౌకర్యాల కల్పనపై చెక్ లిస్టు తయారు చేయాలని సూచించారు. చెక్ లిస్టును ప్రతి హాస్టల్లో ప్రదర్శించాలన్నారు. గురుకులాల భవనాల అద్దె డబ్బులను త్వరలోనే చెల్లిస్తామని అయితే భవనాల యజమానులు విద్యార్థుల సౌకర్యాల కల్పనకు నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల విద్యార్థుల సౌకర్యాల కల్పనకు కావలసిన వాటి గురించి చెక్ లిస్టు తయారు చేసి ఈనెల 29 లోగా తనకు సమర్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

ఓవర్సీస్ స్కాలర్షిప్ విడుదలపై సానుకూలం.. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖలో పెండింగ్ ఉన్న ఓవర్సీస్ స్కాలర్షిప్ బకాయిల జాబితాను తనకు అందజేయాలని అధికారులకు చెప్పారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి సంవత్సరం నిర్మిత గడువులోగా ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారుల దేనిని గుర్తు చేశారు. ఈ వార్షికోత్సవంలో బీసీలకు 800, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 500 మంది విద్యార్థులకు చొప్పున ఓవర్సీస్ స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు.

పెద్దాపూర్ పాఠశాలపై సమీక్ష... జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన తర్వాత అక్కడ తీసుకున్న చర్యల గురించి గురుకులాల సెక్రెటరీ రమణకుమార్ ను ఆరా తీశారు.విద్యార్థులకు మంచాలు,బెడ్స్ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా కింద పడుకోవడానికి వీలులేదని, ప్రస్తుతం ఉన్న భవనాలు సరిపోకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల మైదానం ల్యాండ్ లెవెల్ చేయాలని, విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోనే టాయిలెట్స్, బాత్రూంల నిర్మాణం జరుగాలన్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ కావలసిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నూతన భవనాల నిర్మాణం కోసం కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా,విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం,డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్,అలుగు వర్షిని, శరత్, తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి..

**ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసిన..తల్లాడ మండల బిజెపి నాయకులు**



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**

మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని తల్లాడ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం లో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ మండలంలో గత నెల రోజుల నుండి మండలములో ఏ గ్రామం చూసిన ఏ ఇల్లు చూసినా ప్రతి ఇంటికి అందరూ వైరల్ విష జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. 15 రోజులు నుంచి కూడా వచ్చిన వారికి జ్వరం తగ్గటం లేదని వారు కనీసం నడవలేని స్థితిలో కీళ్ల నొప్పులతో బాధపడుతూ లెగలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారని మండలం యావత్తు ఈ విధమైనటువంటి రోగాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలోనే ఈ విష జ్వరం తట్టుకోలేక బాలపేట గ్రామంలో ఒకరు మృతి చెందారని తెలిపారు. స్థానిక వైద్యాధికారులు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు పెట్టినప్పటికీ కూడా వారిచ్చే మందులకు ఏమాత్రం తగ్గలేదు పేర్కొన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల పాలై జేబులు గుల్ల చేసుకుంటున్నారని పేద ప్రజలు అప్పుల బారిన పడుతున్నారని అన్నారు జ్వరం తగిలితే పాతిక వేల రూపాయల పైన ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలా కొనసాగితే మండలంలో ప్రజలకు ఇంకా రోగాలు ప్రబలిపోయి పలు ఇబ్బందులకు దారితీస్తాయని తెలిపారు. కనుక తక్షణమే ప్రభుత్వం యంత్రాంగం స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక మైనటువంటి ఆరోగ్య సదస్సులు నిర్వహించి రక్తనమోనాలు సేకరించి ఉన్నటువంటి రోగాన్ని గుర్తించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. భాజపా గత నెల రోజుల నుండి స్థానిక వైద్యాధికారి నుండి జిల్లా కలెక్టర్ వరకు ఈ విషయంపై మేము పలుదాపాలుగా వారికి వినతుల రూపంలో తెలియపరచినప్పటికీ సరియైన వైద్య సదుపాయం అందించలేక పోయారని అన్నారు. ఇప్పటికే మండలంలో పతాక స్థాయికి చేరినటువంటి విష జ్వరాలు కీళ్ల నొప్పులు తో బాధపడుతున్న ప్రజలను తక్షణమే వారి వర్ధకు వైద్య సదుపాయాన్ని చేర్చి వారందరినీ కూడా సరియైన వైద్య వైద్యాన్ని అందించాలని మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీ మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలో పారిశుధ్యలు సరిగా లేవన్నారు. తక్షణమే పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణకై బ్లీచింగ్ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేస్తారు. ఈ విషయాన్ని మేము కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి కూడా తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, నాయకులు ధూపాటి భద్రరాజు, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ, సంగీతం సాయి చందు, మండల కార్యదర్శి రాయల రమేష్, యువ మోర్చా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి సుధాకర్, చల్లా నరేష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు గొల్లమందల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఒత్తిడిని మెడిటేషన్ ద్వారా నియంత్రించవచ్చు ... బ్రహ్మకుమారి అరుణ





**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**

విధి నిర్వహణలో ఒత్తిడిని మెడిటేషన్ ద్వారా నియంత్రించవచ్చని బ్రహ్మకుమారి అరుణ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన ప్రజావాణి సందర్భంగా అధికారులు, సిబ్బందికి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి మెడిటేషన్ పై బ్రహ్మకుమారీ అరుణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోజుకు కొద్దీ నిమిషాలైన మెడిటేషన్ చేయాలని, శారీరక వ్యాయామం తో పాటు, మెదడు కు మెడిటేషన్ ద్వారా వ్యాయామం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి గురించి మంచిగా ఆలోచించాలని, అందరికి శుభం కలగాలని కోరుకోవాలని ఆమె అన్నారు. క్షమాభావన పెంపొందించుకోవాలని, మాట తీరు మార్చుకొని, స్వయం నియంత్రణ పాటించాలని అప్పుడే అందరూ స్నేహితులు అవుతారని అన్నారు. అహంభావం దరికి రానివ్వద్దని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం ఆగస్టు 19/ అక్షరం న్యూస్ :**

– రక్త సంబంధానికి ప్రతీకగా అన్నాచెల్లెళ్ళు, అక్క తమ్ముళ్లు ఎంతో ఆనందంగా జరుపుకునే రాఖీ పౌర్ణమి వేడుకలు దమ్మపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధుల దగ్గర నుండి చిన్నారుల వరకు తమ రక్తసంబంధీకులకు రాఖీలు కట్టి సోదరి భావం తెలియజేసుకున్నారు. వివాహాలు జరిగి కాపురాలు చేసుకునే సోదరీమణులు నేడు అన్న తమ్ముళ్ల కోసం ప్రత్యేకంగా వచ్చి రాఖీలు కట్టడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## గోదావరిఖనిలో కేంద్ర హూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సుడిగాలి పర్యటన





**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర హూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోమవారం రాత్రి గోదావరి ఖని లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. గోదావరిఖని కి వచ్చినా ఆయనకు ఘన స్వాగతం లభించింది. తొలుత ఏబీవీపీ సీనియర్ నేత కోమల మహేష్ ఇంటికి వెళ్లి తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు నాయిని మధునయ్య ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి నివాసానికి వెళ్లి తేనేటి విదులో పాల్గొన్నారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీలో టిఆర్ఎస్ విలీనం ఎన్నటికీ కాదని అన్నారు. ప్రజలు తిరస్కరించిన టిఆర్ఎస్ను తీసుకునే అవకాశం లేదని చెప్పారు. అనంతరం ఆయన రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నివాసానికి వెళ్లారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం కందుల సంధ్యారాణి ఆయనకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు జిల్లా బిజెపి అధ్యక్షులు సునీల్ రెడ్డి బల్మూరి వనిత క్యాతం వెంకటరమణ అమరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి...

**కుటుంబ పురోగతికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**

గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి, కుటుంబ పురోగతికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ముదిగొండ మండల కేంద్రంలోని మిత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇందిరా మహిళా శక్తి పథకంపై మహిళా సమైఖ్యలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలకు అద్భుతమైన ప్రతిభ ఉంటుందని, ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటుందని అన్నారు. మహిళాలను కుటుంబానికి శక్తి గా తీర్చిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి రూపకల్పన చేసిందని అన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, వారి ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించిన మార్కెటింగ్, వ్యాపారం గురించిన సంపూర్ణ అవగాహనను పెంపొందించుకొవాలన్నారు. మహిళా సంఘాలన్ని ఒకే చోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం వంటివి కాకుండా, స్థానిక మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించుకోవాలని తెలిపారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడం మాత్రమే కాదు, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహాయ సహకారాలతో, ఎలాంటి అపోహలకు తావు లేకుండా జరగాలని, అప్పుడే అద్భుతమైన విజయాలను చవిచూడగల్గుతామని ఆయన అన్నారు. నాణ్యతతో రాజీ పడకుండా, డిమాండుకు తగ్గ పంపిణీ అందిస్తూ వినియోగదారుల ప్రాధాన్యతను చూరగొని వ్యాపారాలను వృద్ధి చేసుకొవాలన్నారు వ్యాపారం కొరకు తీసుకునే ఋణాలను కూడా సకాలంలో చెల్లించాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు అమలులో ఉన్నాయో కలెక్టర్ వివరించారు. మహిళా సంఘాలు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించే వారిని ఆదర్శంగా తీసుకొని మహిళా సంఘాలన్ని సమన్వయంతో ముందుకు సాగాలని, వారి అనుభవం గమనించి, విజయవంతం అవ్వాలని అన్నారు. గంజాయి అనేది ఒక సామాజిక రుగ్మత అని, దాన్ని పూర్తిగా రూపుమాపాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని, మీరు మీ పిల్లలను పెంచే పద్దతి పై శ్రద్ధ పెట్టాలని ఆయన అన్నారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తున్న వాటిని ఆదుపు చేయడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముదిగొండ మండలం, గోకినపల్లి గ్రామంలో ఇందిరా మహిళాశక్తి పథకంలో మంజూరైన యూనిట్ల ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఇందులో ఇందిర టైలరింగ్ %ు% శారీసెంటర్ , సోని ఫ్యాన్సీ, ఐస్ క్రీమ్ పార్లర్, సాయి డిజిటల్ ఫోటో %ు% వీడియో స్టూడియో, హెర్ సెలూన్ షాప్ లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, డిపిఎంలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా, జవాబుదారితనంతో పనిచేయాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్)**

అధికారులు బాధ్యతగా, జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల హాజరును పరిశీలించారు. అధికారులు విధిగా ప్రజావాణి లో పాల్గొనాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుని నమోదు చేయాలని, పరిష్కార చర్యలు వేగవంతంగా చేపట్టాలని అన్నారు. సోమవారం సాయంత్రం 4.00 గంటల లోగా శాఖల వారిగా దరఖాస్తుల ఆన్లైన్ నమోదు పూర్తిచేసి సంబంధిత అధికారులకు దరఖాస్తులను పరిష్కారానికి అందజేయాలన్నారు. శుక్రవారం లోగా దరఖాస్తులన్ని పరిష్కారం అయ్యేలా కార్యాచరణ చేయాలని, తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి కారణాలు దరఖాస్తుదారునికి తెలుపాలన్నారు. అనంతరం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజువారి ఓపి గురించి, ఏ ఏ బాధలతో రోగులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల కాలమని, వైద్యాధికారులు, సిబ్బంది అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. డెంగ్యూ నియంత్రణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రో ఏజన్సీస్ ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలు, విత్తనాల అమ్మకం గురించి రిజిష్టర్ ను తనిఖీ చేశారు. అనుమతి ఉన్న వాటిని మాత్రమే రైతులకు అందించాలన్నారు. అధిక ధరలు, ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని అన్నారు. రైతులు కోరిన ఎరువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎంపిడిఓ షేక్ సిలార్ సాహెబ్, మండల తహసిల్దార్ పి.వి. రామకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య, లహరి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన గుమ్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు

**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 18 (అక్షరం న్యూస్ )**



చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామం లో సోమవారం రోజున కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గుమ్లాపూర్ – కాట్నపెల్లి గ్రామాలకి నీటి వసతి కల్పిస్తానన్న ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గుమ్లాపూర్ గ్రామానికి గత పాలకులకు ఉరి నీటి సమస్య ల గురించి ఎన్ని సార్లు వారికీ మొర పెట్టుకున్న నెత్తి మీద పెను పారనట్టు పట్టించుకున్న పాపాన లేదని, దానికి నిరసన గా గుమ్లాపూర్, కాట్నపల్లి రైతులందరూ కలిసి సుమారు గత నాలుగు సంవత్సరల క్రితం నాలుగు నుండి ఐదు వేల మందితో కలిసి పార్టీ లకు అతీతంగా గుమ్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద కరీంనగర్ –మంచిర్యాల హైవే పైన సుమారుగా ఒక 5 – 6 గంటలకు పైగా నిరసన కార్యక్రమం చేసినా కూడా నీటి సమస్య గురించి పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రస్తుత చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్నికల సమయంలో గుమ్లాపూర్ కాట్నపల్లి గ్రామాలకు ఒక సంవత్సరం లోపు కాకతీయ కాలువ పనులు ప్రారంభిస్తామని మాట ఇచ్చినారు. మాట ఇచ్చిన ప్రకారం ఈ గ్రామాలకి నీటి వసతి కల్పిస్తాను అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ , కాంగ్రేస్ పార్టీ సీనియర్ కాంగ్రేస్ నాయకులు కోలాపురి శ్రీకాంత్, కనుమల్ల వెంకటి,దుంపల ఐలెందేర్, జంపాల ప్రకాష్, కొత్తూరి సురేష్, బిసవేణి శ్రీను, మండల మల్లేష్, రాజశేఖర్, రాములు, మోహన్, సతయ్య, శంకరయ్య, శంకర్, మెండే కొమురయ్య, శంకరి మల్లేశం, భూమయ్య, సందీప్, ఓదయ్య, మంద నారాయణ పాటు 50 మంది రైతులు పాలుగోన్నారు.

## వరద నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు



**నిజామాబాద్:** నిజామాబాద్ లో వర్షం దంచి కొట్టింది. పలు ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోయాయి. రైల్వే కమాన్? దగ్గర భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకుంది.బస్సులోని ప్రయాణికులు బిక్కు బిక్కుమంటున్నారు. ఈ సమయంలో ఆర్టీసీ బస్సును ఆపేసిన డ్రైవర్? పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు బస్సులోని ప్కయాణికులను రక్షించారు. కుండపోత వానతో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. నిజామాబాద్? లో 7 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు అయిందని సమాచారం అందుతోంది.

## పొంగిపొర్లుతున్న వాగులు.. వంకలు.. ఆదిలాబాద్ జిల్లాలో పలు గ్రామాలకు రాకపోకలు బంద్?



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.చెరువులు నిండుతుండగా, ప్రాజెక్టుల్లోకి వరద పెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి వస్తాడన్న నమ్మకం కనిపించడం లేదు. చాలా చోట్ల రోడ్లపై నీరు ప్రవహిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం చిద్దారి ఖానాపూర్ లో బారి వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో సట్వాజిగూడ ,మార్కాగూడ ,బుర్సాన్ పటార్ ,నోవాగూడ ,లోహర్ ,ఖండాల, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.పలుచోట్ల నీటి మధ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ప్రవాహం ఏ వైపు నుంచి వస్తుందో తెలియదు. వాగు ఎక్కడ పొంగి ప్రవహిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎటు చూసిన నీరే.. చిన్న కాలువ నుంచి పెద్ద వాగు వరకు.. అంతా నీరే. కాల్వలు, వాగులు పొంగిపొర్లుతుండటంతో రహదారులు స్థంబించిపోయాయి.

## బంగారానికి మళ్లీ డిమాండ్.. పెరిగిన ధర


దిల్లీ: బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఇటీవలే తగ్గినట్లు తగ్గిన పసిడి ధర మళ్లీ పైకెగసింది. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాల వల్ల సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారం వైపు పెట్టుబడులు మళ్లించడంతో అంతర్జాతీయంగా దీనికి డిమాండ్ ఏర్పడింది.ఫలితంగా ధరలు పెరిగాయి. దేశీయంగానూ ఆ ప్రభావం కనిపించింది. దేశ రాజధాని దిల్లీలో స్పాట్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఒక్కరోజే ఏకంగా రూ.970 పెరిగి రూ.56,550కి చేరింది. వెండి కిలో సైతం రూ.1600 మేర పెరిగి రూ.63,820కి పెరిగింది. అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సు ధర 1875 డాలర్లు వద్ద ట్రేడవుతుండగా.. వెండి 20.75 డాలర్ల వద్ద కొనసాగుతోంది.అంతర్జాతీయంగా ధరలు పెరగడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ వెల్లడించారు. అమెరికా డాలర్ విలువ పతనం అవ్వడం, ద్రవ్యోల్బణం కట్టడికి ఓ వైపు ఫెడ్ రేట్ల పెంపు చేపడుతున్నా యూఎస్ ఎకమిక్ డేటా పాజిటివ్‌గా రావడం, అమెరికాలో రెండు బ్యాంకులు దివాలా తీయడం వంటి పరిణామాలు మదుపరుల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారం వైపు పెట్టుబడులు మరలించడం వల్ల బంగారానికి ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడిందని, దీంతో ఐదు వారాల గరిష్ఠానికి బంగారం ధర చేరిందని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ నవనీత్ దమానీ వెల్లడించారు. గమనిక: ఈ వార్త/ కథనం అవగాహన కోసం మాత్రమే. బంగారం ధరల్లో ప్రాంతాన్ని బట్టి వ్యత్యాసం ఉంటుంది. అసలు ధర కోసం స్థానిక బంగారం దుకాణదారుల్ని సంప్రదించండి.

# గులాబీ ఉప్పు కథ తెలుసా?!



'ఉప్పు ఎంత తగ్గిస్తే అంత మంచిది, ఆరోగ్యసమస్యలు తగ్గుతాయి...' అని వైద్యులు, పోషక నిపుణులు పదే పదే చెబుతున్న విషయం అందరికీ బాగానే అర్థమైంది.అందుకే దాన్ని తగ్గించుకుని తినడంతోపాటు ఉప్పుల్లో తక్కువ హాని కలిగించేవాటిని వెతికి మరీ కొంటున్నారు. అందులో భాగంగా ఈమధ్య మార్కెట్లో ఎక్కువగా కనిపిస్తున్నదే 'హిమాలయన్ పింక్ సాల్ట్'. అసలేమిటీ గులాబీ రంగు ఉప్పు... ఎక్కడిదీ... ఎందుకు మంచిదీ... తెలుసుకో వాలంటే..!వినడానికి వింతగా అనిపిం చవచ్చుగాక, కానీ ఈ మధ్య సూపర్ మార్కెట్లలో తెల్లని ఉప్పు ప్యాకెట్ల కన్నా గులాబీరంగులోని సాల్ట్ ప్యాక్‌లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అది పొడిఉప్పు(టేబుల్‌సాల్ట్) లేదా కల్లుఉప్పు... ఏదయినా కావొచ్చు, దానిమీద హిమాలయన్ పింక్ సాల్ట్ లేదా సైంధా నమక్(సైంధవ లవణం)అన్న లేబుల్ కనిపిస్తుంది. అంతేనా, ఒకప్పుడు ఊళ్లలోకి ఉప్పు బండ్లు వచ్చినట్లే ఈమధ్య పెద్ద పెద్ద గులాబీరంగు ఉప్పు రాళ్లనీ ట్రక్కుల్లో తెచ్చి నగరాల్లోనూ పట్టణాల్లోనూ అమ్ముతున్నారు. దాంతో ధర ఎక్కువైనా చాలామంది ఇష్టంగానో కష్టంగానో దీన్ని కొంటున్నారు. అదేమని అడిగితే... ఆరోగ్యానికి మంచిదనీ చెబుతున్నారు. పోషక నిపుణులు సైతం అందులో నిజం లేకపోలేదనీ అంటున్నారు.ఉప్పు లేని పప్పే కాదు, ఏ వంటయినా చప్పగానే ఉంటుంది(ఒక్క మిఠాయిలు తప్ప). ఎన్ని దినుసులు ఉన్నా కూరలో ఉప్పు లేకపోతే సహించదు. అలాగని ఉప్పు రుచి కోసమేనా అంటే కాదనే చెప్పాలి. శరీరం నిర్వహించే రోజువారీ విధులకు ఉప్పూ అవసరమే. అందులోని సోడియం ఎలక్ట్రొలైట్‌లా పనిచేస్తుంది. నరాల ప్రేరణకీ, కండరాల సంకోచానికీ, కణాల్లో నీరు, ఖనిజాల సమతుల్యతకీ శరీరానికి ప్రతిరోజూ 500 మి.గ్రా. సోడియం కావాలి. అందుకే ఆరోగ్యవంతులు రోజుకు 2300 మి.గ్రా. సోడియం క్లోరైడ్(ఉప్పు)ను తీసుకోవచ్చని 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' చెబుతోంది. ఇది ఒక టీస్పూను(5గ్రా.) ఉప్పుతో సమానం. ఇంతకు మించి తింటే ముప్పు తప్పదు అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. బీపీ ఉన్నవాళ్లయితే 1500మి.గ్రా.(3.75)గ్రా.కన్నా తక్కువ తింటేనే మంచిదట.అయితే సముద్ర నీటిని సూర్యరశ్మికి ఎండబెట్టి తయారుచేసే సముద్రపు ఉప్పులోనూ సోడియంతోపాటు కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం... వంటి ఖనిజాలు కొద్దిపాళ్లలో ఉంటాయి. కాబట్టి ప్రస్తుతం వాడుకలో ఉన్న తెల్లఉప్పూ ఆరోగ్యానికి మంచిదే. అయితే అందులోని మలినాలను శుద్ధి చేసే ప్రక్రియలో సోడియం మినహా మిగిలిన ఖనిజాల శాతం తగ్గిపోతుంది.అదే ప్రకృతే స్వయంగా ఏర్పరచిన హిమాలయన్ పింక్ రాక్ సాల్ట్‌లో సోడియం క్లోరైడ్‌తోపాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, సిలికాన్, బేరియం... వంటి మూలకాలూ కొద్దిపాళ్లలో ఉంటాయి. అందుకే దీన్ని సహజ ఉప్పు అనీ, సముద్ర ఉప్పుకన్నా మంచిదనీ చెబుతున్నారు. పైగా ఇందులో అయొడిన్ కూడా స్వల్పంగా ఉంటుంది. అయితే థైరాయిడ్ సమస్యల నివారణకు అది చాలదన్న కారణంతో కొన్ని కంపెనీలు టేబుల్ సాల్ట్‌లో మాదిరిగానే పింక్‌సాల్ట్‌కీ అయొడిన్‌ను చేరుస్తున్నాయి.నిజానికి సముద్ర ఉప్పు కూడా అందులోని ఖనిజాలూ మలినాలను బట్టి తెలుపు, బూడిద, లేత గులాబీరంగుల్లోనే ఉంటుంది. శుద్ధి చేయడంతో తెల్లగా మారిపోతుంది. కానీ హిమాలయన్ సాల్ట్ లేత గులాబీ రంగులో ఉంటుంది. అయితే ఈ ఉప్పురాళ్లు కూడా తెలుపు, నారింజ, బూడిద, ఎరుపు... ఇలా భిన్న రంగుల్ని కలిగి ఉంటాయి. అవన్నీ కలిపి కొట్టినప్పుడు అది లేత గులాబీ నుంచి లేత నారింజ వర్ణాలను సంతరించుకుంటుంది. సముద్ర ఉప్పుతో పోలిస్తే ఇది కాస్త తియ్యని రుచితో ఉంటుంది. పైగా ఈ ఉప్పురాళ్లతో గ్లాసులూ గిన్నెలూ కూడా చేస్తున్నారు. చికెన్, చేపలు...వంటివాటిని వీటిమీద కాలిస్తే రుచిగా ఉంటాయన్న కారణంతో కొన్నిచోట్ల ఈ ఉప్పు రాళ్లను వంటపాత్రలు లేదా గ్రిల్‌గానూ కూడా వాడుతున్నారు.

## ప్రపంచంలో బెస్ట్ ఎయిర్‌పోర్టులివే.. భారత విమానాశ్రయాలు ఏ స్థానంలో..?



దోహాలోని హమద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్టుగా నిలిచింది. సింగపూర్‌కు చెందిన ఛాంగి రెండో స్థానంలో ఉంది.కొన్నేళ్లుగా ఈ జాబితాలో తొలి రెండు స్థానాలను ఈ రెండే పంచుకుంటుండడం విశేషం. స్కైట్రాక్స్ ఏటా విడుదల చేసే ఈ నివేదికలో గతేడాది ఛాంగి అగ్రభాగాన నిలిచింది.సియోల్ ఇన్చెయాన్ విమానాశ్రయం మూడో స్థానంలో నిలిచింది. 2024లో ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎయిర్‌పోర్టుగానూ ఇది అవార్డు సొంతం చేసుకుంది. టోక్యోలోని హనీదా, నరీతా వరుసగా నాలుగు, ఐదు స్థానాలను దక్కించుకున్నాయి. హాంకాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏకంగా 22 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంకుకు చేరుకోవడం విశేషం. కొవిడ్ ఆంక్షలు పూర్తిగా ఎత్తివేయడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడం అందుకు దోహదం చేసింది.అమెరికాకు చెందిన ఏ ఒక్క విమానాశ్రయం కూడా తొలి 20 స్థానాల్లో లేకపోవడం గమనార్హం. సియాటెల్‌లోని టకోమా ఎయిర్‌పోర్టుకు దక్కిన 24వ ర్యాంకే ఆ దేశానికి అత్యుత్తమైనది. ఐరోపా ప్రాంతంలో ప్యారిస్ చార్లెస్ డి గలే, మ్యూనిచ్, జ్యూరిక్ టాప్-10లో చోటు దక్కించుకున్నాయి.భారత విమానాశ్రయాలు ఇలా..ఈ జాబితాలో తొలి 100 ఎయిర్‌పోర్టుల్లో భారత్‌కు చెందినవి నాలుగు మాత్రమే ఉన్నాయి. దిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 36వ స్థానంలో నిలిచింది. బెంగళూరు ఎయిర్‌పోర్టు స్థానం 69 నుంచి 59కి మెరుగైంది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు స్థానం 65 నుంచి 61కి ఎగబాకింది. ముంబయి ఛత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మాత్రం 84 నుంచి 95వ స్థానానికి పడిపోయింది.దిల్లీ విమానాశ్రయం దక్షిణాసియాలో బెస్ట్ ఎయిర్‌పోర్టుగా నిలిచింది. సిబ్బంది సేవల్లో హైదరాబాద్ ఎయిర్‌పోర్టు దక్షిణాసియాలోనే అగ్రస్థానం దక్కించుకుంది. అలాగే దక్షిణాసియాలో ఉత్తమ ప్రాంతీయ ఎయిర్‌పోర్టుగా బెంగళూరు నిలిచింది.న్యూయార్క్‌లోని జెఎఫ్‌కే విమానాశ్రయం ఐదు స్థానాలు కోల్పోయి 93లో నిలిచింది. లాగార్డియా 57 నుంచి 33కు ఎగబాకింది.ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టు తొలిస్థానంలో నిలిచింది. జాబితాలో 19వ స్థానాన్ని నిలబెట్టుకుంది.లండన్ హీత్రో విమానాశ్రయం ఒక స్థానం మెరుగుపడి 21కి చేరింది. గాట్విక్ ఏడు స్థానాలు ఎగబాకి 48లో నిలిచింది.జపాన్‌కు చెందిన ఒకినావా ఎయిర్‌పోర్టు ఏకంగా 199 నుంచి 91వ స్థానానికి చేరడం విశేషం.ప్రపంచంలో తొలి 20 అత్యుత్తమ విమానాశ్రయాలు ఇవే..1.హమద్ (దోహా) 2.ఛాంగి (సింగపూర్) 3.ఇన్చెయాన్ (సియోల్) 4.హనీదా (టోక్యో) 5.నరీతా (టోక్యో) 6.చార్లెస్ డి గలే (పారిస్) 7.దుబాయ్ (యూఏఈ) 8.మ్యూనిచ్ (జర్మనీ) 9.జ్యూరిక్ (స్విట్జర్లాండ్) 10.ఇస్తాంబుల్ (తుర్కియే) 11.హాంకాంగ్ 12.ఫ్యూమిసినో (రోమ్) 13.వియన్నా (ఆస్ట్రియా) 14.వాంటా (హెల్సింకీ) 15.బరజాస్ (మ్యాడ్రిడ్) 16.సెంట్రైర్ నగోయా (జపాన్) 17.వాంకోవర్ (కెనడా) 18.కాన్సాయ్ (జపాన్) 19.మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) 20.కోపెన్ హెగెన్ (డెన్మార్క్)

## అమాయకుల జాబితా!



శ్రీకృష్ణదేవరాయల వారి సభ జరుగుతోంది. ఒక అరబ్ దేశస్థుడు వచ్చి... తనను తాను గుర్రాల వర్తకుడిగా పరిచయం చేసుకున్నాడు. సంచిలోంచి ఏదో చిత్రం తీసి రాజుకు చూపించాడు.అది ఓ అందమైన, బలమైన అరేబియన్ గుర్రానికి సంబంధించింది. రాయలవారికి బాగా నచ్చింది. సమావేశ మందిరం బయటకు వచ్చి, అక్కడున్న గుర్రాన్ని చూశారు. 'నాకు ఇలాంటివి ఓ ఇరవై కావాలి' అన్నారు రాయలు. 'యాభైవేల బంగారు నాణేలు అవుతాయి. ముందు పదివేల బంగారు నాణేలు ఇవ్వండి. మూడు రోజుల్లో గుర్రాలను మీకు అందించి, మిగతా సొమ్ము తీసుకుంటాను' అన్నాడు ఆ వర్తకుడు. ఎలాగైనా వాటిని సొంతం చేసుకోవాలనుకున్న రాయలు మరో ఆలోచన చేయకుండా వర్తకుడికి పదివేల బంగారు నాణేలు ఇప్పించారు. పది రోజులు గడిచాక ఓరోజు రాయలవారికి గుర్రం సకిలింపు వినిపించింది. అప్పుడు ఆ వర్తకుడి విషయం గుర్తొచ్చింది. ఇంతలో తెనాలి రామలింగడు, రాజుకు ఎదురుగా కూర్చొని ఏదో రాస్తూ కనిపించాడు. 'ఏం రాస్తున్నావు రామలింగా?' అని అడిగారు రాయలు. 'మన రాజ్యంలోని అమాయకుల పేర్ల జాబితా మహారాజా!' అన్నాడు రామలింగడు. 'ఏదీ నాకోసారి చూపించు...' అంటూ అతడి చేతిలోని పత్రాన్ని తీసుకుని చూశారు. మొదటి పేరు 'శ్రీకృష్ణదేవరాయలు' అని ఉంది. 'ఏంటీ... నేను అమాయకుడినా?' అని అడిగారు రాయలవారు. 'ముక్కూ మొహం తెలియని వ్యక్తికి పదివేల బంగారు నాణేలు ఇచ్చి, మోసపోయిన మీరు అమాయకులేగా ప్రభూ!' అన్నాడు రామలింగడు. 'ఏమో... ఆ వర్తకుడు నేడో... రేపో... వస్తాడేమో... రాడని నువ్వెలా చెప్పగలవు?' అని కాస్త కోపంగానే అన్నారు రాయలు. 'ప్రభూ అతడు ఒకవేళ వస్తే... మీ పేరు చెరిపేసి... ఆ స్థానంలో ఆ వర్తకుడి పేరు రాస్తా' అని అన్నాడు తెనాలి. రాయలవారికి రామలింగడి మాటల అంతరార్థం అర్థమైంది. 'నిజంగానే నేను కాస్త తొందరపాటుతో వ్యవహరించాను. ఇకపై ఆలోచించకుండా, ఆస్థానంలోని తెనాలిలాంటి తెలివైన వ్యక్తుల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఏ ముఖ్యమైన నిర్ణయమూ తీసుకోను' అని తన మనసులో అనుకున్నారు. కాసేపు రాజు మౌనంగా ఉండిపోవడంతో... ఆ జాబితాలో ఆయన పేరు చెరిపేసి 'వాస్తవాలను గ్రహించారు కాబట్టి. ఇప్పుడిక మీరు అమాయకులు కాదు' అన్నాడు రామలింగడు. రాయలవారు నవ్వుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# ఈ ఆహారాలు ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ, ఈ సమయంలో వాటిని తినవద్దు!



మనిషి ఆరోగ్యానికి ఆహారం చాలా అవసరం. ఆరోగ్యకరమైన ఆహారం మీకు ఎక్కువ శక్తిని ఇస్తే, అనారోగ్యకరమైన ఆహారం మిమ్మల్ని బలహీనపరుస్తుంది. అలాగే, మనం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా, కొన్ని ఆహారాలు కొన్ని సమయాల్లో మాత్రమే తినాలి, రోజులో ఏదో ఒక సమయంలో మనకు నచ్చిన ఆహారాన్ని తినలేము.మన జీవనశైలి ఆరోగ్యంగా ఉండాలంటే ఏ ఆహారం తినాలి, ఏది తినకూడదు అనే ప్రాథమిక సమాచారం మన దగ్గర ఉండాలి. ఈ విషయంలో మేము ఉదయం, మధ్యాహ్నం మరియు రాత్రి తినకూడని ఆహారాల జాబితాను మీకు అందించబోతున్నాము:హెల్తీగా ఉండడం వల్ల ఎక్కువగా బ్రేక్ ఫాస్ట్ గా గోధుమ రొట్టెలు తింటాం. రిఫైన్డ్ వైట్ బ్రెడ్ మీ బ్లడ్ షుగర్ మరియు ఎనర్జీ లెవెల్స్ త్వరగా పడిపోతుంది. కాబట్టి ఉదయాన్నే గోధుమ రొట్టె తినడం మంచి అలవాటు కాదు.

### చక్కెరతో కాఫీ

మార్నింగ్ కాఫీ అనేది చాలా మందికి అడిక్షన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు, కాఫీ లేకుండా రోజుని ప్రారంభించలేరు, కానీ మీరు ఉదయాన్నే కాఫీలో చేర్చుకునే చక్కెరలో కేలరీలు అధికంగా ఉంటాయి మరియు ఇతర పోషకాలు లేవు. బదులుగా, కాఫీ కొంత సమయం తర్వాత మీకు షుగర్ క్రాష్‌ని కలిగిస్తుంది. ప్రత్యామ్నాయంగా, మీరు అరటిపండ్లు, బాదం వెన్న మరియు స్వచ్ఛమైన తేనెతో కాఫీ స్మూతీని ఇంట్లో తయారు చేసుకోవచ్చు.

### పండ్ల రసం

పండ్ల రసం ఉపరితలంపై ఆరోగ్యంగా కనిపించినప్పటికీ, అది మంచిది కాదు. త్వరితగతిన విటమిన్ సి లేదా న్యూట్రీషియన్ బూస్ట్ కోసం ప్రతి ఒక్కరూ జ్యూస్ చేయడంలో ఉత్సాహం చూపుతారు, కానీ మీరు జ్యూస్ చేసినప్పుడు, మీరు పీచుపదార్థాలన్నింటినీ తీసివేసి, చక్కెరను జోడించి, ఇంకా ఎక్కువ కేలరీలు పొందుతారు. పండ్లను యథాతథంగా తీసుకోవడం వల్ల వాటిలోని పీచు, తొక్కలోని మూలకాలు శరీరానికి మరింత శక్తిని ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### పొడి తృణధాన్యాలు

పొడి తృణధాన్యాలు తరచుగా ఆకలిని తీర్చవు ఎందుకంటే వాటిలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి కాని ఫైబర్ తక్కువగా ఉంటుంది. కాబట్టి ఇది త్వరగా జీర్ణమవుతుంది, కొంతకాలం తర్వాత మీకు ఆకలి వేస్తుంది మరియు ఇంకేదో కావాలి. మీ రోజును ఈ విధంగా ప్రారంభించడం వల్ల రక్తంలో చక్కెర తగ్గడం, శక్తి తగ్గడం మరియు చక్కెర కోరికలు తగ్గుతాయి.బంగాళాదుంపలు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది, కానీ వాటిలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది మరియు శక్తిని నిలబెట్టే ప్రోటీన్ తక్కువగా ఉంటుంది. ఇందులో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి, అధిక కార్బోహైడ్రేట్ ఆహారాలు మీకు నిద్రను కలిగిస్తాయి. మీరు కార్బోహైడ్రేట్లను తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయిబీ ఫలితంగా, మీ రక్తప్రవాహం నుండి మీ కణాలలోకి చక్కెరలను రవాణా చేయడానికి మీ శరీరం ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది మధ్యాహ్నం అలసిపోయినట్లు మరియు నిద్రపోయేలా చేస్తుంది.

### వేయించిన ఆహారాలు

వేయించిన ఆహారంలో అధిక కొవ్వు పదార్థం కారణంగా జీర్ణం కావడానికి కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి మీ శరీరం దాని జీర్ణక్రియపై ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది, ఇది మీకు శక్తి తక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది.

### అరటిపండు

ఈ పండులో పొటాషియం అధికంగా ఉంటుంది మరియు అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ ఉంటుంది, ఇది మెదడులో మారుతుంది, ఇది సెరోటోనిన్ మరియు మెలటోనిన్ హార్మోన్లుగా మారుతుంది. నేషనల్ స్లీప్ ఫౌండేషన్ ప్రకారం, సెరోటోనిన్ మీ మానసిక స్థితిని పెంచుతుంది, మెలటోనిన్ మీ అంతర్గత గడియారాన్ని నియంత్రిస్తుంది మరియు మిమ్మల్ని నిద్రపోయేలా చేస్తుంది.

### గ్రీన్ సలాడ్

మధ్యాహ్న అలసటను కలిగించే లంచ్ ఫుడ్స్‌లో గ్రీన్ సలాడ్ ఒకటి. సమతుల్య భోజనం లేదా చిరుతిండిగా తినకపోతే దాదాపు అన్ని ఆహారాలు అలసటను కలిగిస్తాయి. సలాడ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది.చాలా మందికి మద్యం సేవించి రాత్రి పడుకునే అలవాటు ఉంటుంది. ఈ రోజు భారతదేశంలోని చాలా మంది మిలీనియల్స్ తమ బరువును తగ్గించుకోవడానికి చాలా సమయాన్ని మరియు శక్తిని వెచ్చిస్తున్నారు. జిమ్ లకు వెళ్లి వ్యాయామాలు చేస్తూ ఫ్యాట్ కరిగించుకునేందుకు శ్రమిస్తున్నారు. తక్కువ కొవ్వు, పిండి పదార్థాలు, ఎక్కువ పోషకాలు, విటమిన్లు ఉండే అవకాడో, క్వినోవా, అవకాడో లాంటి పండ్లను ఎక్కువగా తింటున్నారు.కానీ ఓ శతాబ్దం కిందే డైట్ పాటించడం వల్ల కలిగే లాభాలను గుర్తించిన వ్యక్తి ఒకరు ఉన్నారు. ఆయనే మహాత్మా గాంధీ. గాంధీజీ 153వ జయంతిని అక్టోబర్ 2, 2022న జరుపుకుంటాం.గాంధీ ఎలాంటి డైట్ పాటించారు.. ఎలాంటి పోషకాహారం తీసుకున్నారు.

# వామన అవతారం తరువాత విష్ణుమూర్తి ఎక్కడ ప్రత్యక్షమయ్యాడో తెలుసా..




హైదరాబాద్ (అక్షరంన్యూస్)

భారతదేశం దేవాలయాల నిలయం. ఇక్కడ లక్షల దేవాలయాలు ఉన్నాయి. వీటిలోని పలు ఆలయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ఈ ఆలయాలలోని కొన్నింటిలో ఎన్నో రహస్యాలు దాగి ఉన్నాయి.కొన్ని అందమైన ఆలయాలైతే, మరికొన్ని అద్భుతాలకు నిలయాలు. వామన అవతారం నుండి విముక్తి పొందిన తర్వాత విష్ణువు మొదటిసారి ఇక్కడే ప్రత్యక్షమయ్యాడని స్థానికులు నమ్ముతారు..కొన్ని దేవాలయాలు దూరప్రాంతాలలో నెలకొనివుంటాయి. వాటి దగ్గరకు చేరుకోవాలంటే ఎంతో శ్రమించాలి. అలాంటి ఒక దేవాలయం ఉత్తరాఖండ్ లోని చమోలి జిల్లాలో ఉంది. ఈ బన్సీ నారాయణ్ ఆలయం ప్రత్యేకత ఏమిటంటే, ఈ ఆలయం ఏడాది పొడవునా మూసివేసే ఉంటుంది. కేవలం రక్షా బంధన్(రాఖీ) రోజున మాత్రమే ఆలయ తలుపులు తెరుచుకుంటాయి. ఈ ఆలయం ఎంతో విశిష్టమైనది. వామన అవతారం నుండి విముక్తి పొందిన తర్వాత విష్ణువు మొదటిసారి ఇక్కడే ప్రత్యక్షమయ్యాడని స్థానికులు నమ్ముతారు.. ఉత్తరాఖండ్ లోని చమోలి జిల్లాలోని దుర్గమ లోయలో ఉన్న ఈ ఆలయాన్ని బన్సీనారాయణ లేదా వంశీనారాయణ దేవాలయం అని అంటారు. ఈ ఆలయానికి చేరుకోవడం అంత సులభమేమీ కాదు. దాదాపు 12 కిలోమీటర్ల దూరం నడవాల్సి ఉంటుంది. ట్రెక్కింగ్ చేస్తూ చాలా మంది ఈ ఆలయానికి చేరుకుంటారు. ఈ దేవాలయం పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంది. బన్సీ నారాయణ్ ఆలయంలో విష్ణువు, శివునితో పాటు గణేశుని విగ్రహాలు కూడా కనిపిస్తాయి. ఈ ఆలయ తలుపులు రక్షా బంధన్ రోజున మాత్రమే తెరుస్తారు. రక్షా బంధన్ నాడు స్థానికులు ఈ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టే సమయానికి ముందు ఇక్కడికి వచ్చి పూజలు చేస్తారు. ఈ ఆలయానికి సంబంధించిన స్థల పురాణం విషయానికొస్తే విష్ణువు తన వామన అవతారం నుండి విముక్తి పొందిన తర్వాత ఇక్కడే మొదటిసారిగా కనిపించాడని చెబుతారు. ఈ ఆలయానికి సమీపంలో ఒక గుహ కూడా ఉంది. ఇక్కడ భక్తులు కానుకలు సమర్పించుకుంటారు. రక్షాబంధన్ రోజున స్థానికులు ప్రసాదంలో వెన్న కలిపి దేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు.

# రింగ్‌రోడ్డు వరకు గ్రేటర్ విస్తరణపై గంపెడాశలు

### తెల్లాపూర్ ప్రాంతాలకు అనుసంధానంగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన గోపనపల్లి ఫ్లైఓవర్





హైదరాబాద్ (అక్షరంన్యూస్)

గ్రేటర్ హైదరాబాద్ విస్తీర్ణాన్ని రింగ్ రోడ్డు వరకు పొడిగించి ఈ ప్రాంతాలన్నింటినీ ఒకే గూటి కిందకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు.ఈ ప్రతిపాదనపై ప్రజల్లో ఎంతో ఆసక్తి నెలకొంది. తద్వారా కలిగే ప్రయోజనాలపై ప్రజలతోపాటు స్థిరాస్తి వ్యాపారులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. సాఫ్ట్‌వేర్ హబ్‌గా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రాంత ప్రజలతోపాటు అనుబంధం ఉన్న చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన నివాసితులు ఎంతో సానుకూల దృక్పథంతో ఎదురుచూస్తున్నారు.నల్లగండ్ల నుంచి రింగ్ రోడ్డుకు అనుసంధానమైన రేడియల్ రోడ్డుశేరిలింగంపల్లి ప్రాంతానికి అనుకొని అనేక మున్సిపాలిటీలు, నిజాంపేట కార్పొరేషన్ ఉన్నాయి. నిర్మాణాల విషయంలో ఈ ప్రాంతాలు దాదాపు శేరిలింగంపల్లి ప్రాంత స్థాయితోపాటు గేటెడ్ కమ్యూనిటీ బహుళ తస్తుల భవనాలు, విల్లా గేటెడ్ కమ్యూనిటీలు, స్టాండీ లోన్ అపార్ట్‌మెంట్లు పెద్దఎత్తున వెలిశాయి.బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు జరిగినా.. ప్రణాళికాబద్ధమైన భూగర్భ డ్రైనేజీ, సరైన రోడ్లు, మంచినీటి వ్యవస్థ, వీధి దీపాలు, నాలాల సంరక్షణ సక్రమంగా లేకపోవడం ఇలా ఒకటేమిటి అనేక సమస్యలతో ఇబ్బందిపడుతున్న పలు మున్సిపాలిటీలున్నాయి.గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, నానక్‌రాంగూడ ప్రాంతాలకు సాఫ్ట్‌వేర్ నిపుణులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విధులు నిర్వహించడానికి వస్తున్నారు. వాస్తవానికి సాఫ్ట్‌వేర్ నిపుణులు ఇల్లు తక్కువ రేట్లో వస్తాయని అనేక ఏళ్ల క్రితం కొనుగోలు చేసి నివాసం ఉంటూ విధులకు ఈ ప్రాంతాలకు విచ్చేస్తున్నారు. సరైన అనుసంధాన రోడ్ల లోపం, వీధి దీపాలతో సహా అనేక సమస్యలు వారు ఎదుర్కొంటున్నారు.తాజాగా ప్రభుత్వం రింగ్ రోడ్డుకు వరకు నగరాన్ని విస్తరించి అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ అంశం శేరిలింగంపల్లి చుట్టూ ఉన్న ప్రాంతాలవారికి ఎంతో ఆనందాన్ని కలిగించే అంశం. ముఖ్యంగా అనుసంధాన రోడ్లు ఏర్పడటంతోపాటు, ప్రణాళికబద్ధమైన అభివృద్ధి జరుగుతుందని ఆశాభావంతో ఉన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో తమ భవనాలు, స్థలాలు వేగంగా అమ్ముడు అవుతాయని స్థిరాస్తి వ్యాపారులు సైతం గంపెడాశతో ఉన్నారు. ఇది ఒక శుభ పరిణామంగా భావిస్తున్నారు. అమీన్‌పూర్, తెల్లాపూర్, మణికొండ, నార్సింగి, బండ్లగూడ జాగీర్ ఇలా అనేక ప్రాంతాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల సమస్యలపై కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నాం. గ్రేటర్ పరిధిలోని ప్రాంతాలకంటే మా పరిధిలో ప్రాంతాల భవనాల నిర్మాణాలు పెద్దఎత్తున జరిగాయి. సరైన రోడ్లు, వీధిదీపాలు, భూగర్భ డ్రైనేజీ, మంచినీరు లేక అనేక సమస్యలతో అల్లాడిపోతున్నాం. గ్రేటర్‌లో జరిగే అభివృద్ధి మా ప్రాంతాలలో జరగడం లేదు. నిధుల సమస్య, ఒక ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగడం లేదు. ఇది జరగాలంటే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం ప్రకారం రింగ్‌రోడ్డు లోపల ఉన్న మా ప్రాంతాలు గ్రేటర్ పరిధిలోకి వస్తేనే ప్రయోజనం కలుగుతుంది. గ్రేటర్‌లో ఒక విధమైన ఆస్తి పన్ను విధానం ఉండగా.. మున్సిపాలిటీప్రాంతాల్లో మరో విధానం ఉండడంతో మేము అధిక పన్ను చెల్లించాల్సి వస్తుంది. దీనిపై సైతం పోరాటం సాగిస్తున్నాం. ఆ ప్రాంతాలను గ్రేటర్ పరిధిలోకి తీసుకొస్తే పన్ను భారం తగ్గడమే కాక ప్రణాళికబద్ధమైన అభివృద్ధితో వేగంగా మౌలిక సదుపాయాలు అందుతాయని ఎదురుచూస్తున్నాం.

# ముంబయితో బరాబర్.. బేగంబజార్

### జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోకాపేటను మించిన ధరలిక్కడ –బేగంబజార్ ఫీల్‌ఖానాలోని అజీజ్ ప్లాజా వాణిజ్య సముదాయం

### హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన భూములంటే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కోకాపేట వంటి పేర్లు వినిపిస్తాయి.

### వీటి ధరలను తలదన్నేలా బేగం'బజార్' నిలుస్తోంది. ఇక్కడ గజం భూమి ధర కనిష్ఠంగా రూ.10 లక్షలు.. ముంబయితో ఇక్కడి ధరలు పోటీపడుతున్నాయి.

హైదరాబాద్ (అక్షరంన్యూస్)



తెలుగు రాష్ట్రాలకు ప్రముఖ హోల్‌సేల్ వ్యాపార హబ్‌గా హైదరాబాద్‌లోని బేగంబజార్ మార్కెట్ పేరుగాంచింది. ఇక్కడ స్థలం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళుతున్నాయి. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో ఎక్కడా కనీవినీ ఎరుగని స్థాయిలో ఇక్కడి భూముల ధరలు అందరినీ ఔరా అనిపిస్తున్నాయి. హోల్‌సేల్ మార్కెట్లకు నెలవుగా ఉన్న బేగంబజార్ మార్కెట్‌లో ప్రాంతాన్ని బట్టి గజానికి కనీస ధర రూ.10 లక్షలకు తక్కువ కాకుండా.. ప్రైమ్ ఏరియాల్లో గజానికి రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షలు పలుకుతోంది. ఈ ధరలు ఇక్కడి కొనుగోలుదారులకు కొత్తేమీ కాకున్నా..! బయట ప్రపంచాన్ని చూసే వారికి వింతగానే కనిపించడం, వినిపించడం ఆశ్చర్యకర పరిణామం. ఇక్కడ కొత్తగా స్థలాల లభ్యత లేకున్నా పాత (పురాతన శిథిలావస్థకు చేరిన) భవనాలే ఇక్కడి యజమానులకు రూ.కోట్లలో కాసుల వర్షం కురిపిస్తుండటం విశేషం. టాస్ వేస్తారు..భూ లభ్యత లేకపోవడంతో పాత భవనాలే కొత్త ప్రపంచానికి నాంది పలుకుతున్నాయి. ఆ పాత భవనాల కోసం ఇక్కడి వ్యాపారులు నిరంతరం అన్వేషిస్తూనే ఉంటారు. పాత భవనం అమ్మకానికి పెట్టారంటే చాలు.. పదుల సంఖ్యలో వ్యాపారులు వాలిపోతారు. ఒకరు ఇంతంటే మరొకరు మరింత అంటూ రేట్లను పెంచుతూ వేలం పాటను తలపించేలా సదరు భూమి యజమానికి కాసుల పంట కురిపించేలా పోటీ పడుతుంటారు. కొన్ని సందర్భాల్లో కొనుగోలుదారుల ఒత్తిడుల వల్ల అమ్మకందారుడు 'టాస్' వేసి మరీ ఆ స్థలాన్ని అమ్ముతున్నారు.2014 తర్వాత పెరిగిన ధరలు..ఉమ్మడి ఏపీ ఉన్నంత వరకు స్థిరంగా ఉన్న ఇక్కడి భూముల ధరలకు 2014 తర్వాత రెక్కలు వచ్చాయి. గతంలో గజం భూమి ధర రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు పలికేది. నేడు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఆయా ప్రాంతాలను బట్టి ధరలు పలుకుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బేగంబజార్ హోల్‌సేల్ మార్కెట్లకు విపరీతమైన డిమాండు పెరిగింది. ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు.. తమ సొంత రాష్ట్రాలైన రాజస్థాన్, గుజరాత్, యూపీ, మహారాష్ట్ర, తదితర ప్రాంతాల నుంచి తమ వారిని రప్పించుకొని ఇక్కడే స్థిరపడి పెద్ద ఎత్తున వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు. బేగంబజార్‌లో కిరాణా మార్కెట్ దుకాణాల సముదాయం..అడుగుల ధర..గజం స్థలం ధరలు ఇలా ఉంటే.. చదరపు అడుగుల చొప్పున విక్రయాలు జరిగే మల్గీలు (దుకాణాల) ధరలు కూడా రూ. కోట్లలోనే ఉండడం మరోకోణం. గజం ధర గరిష్ఠంగా రూ.20 లక్షలు, చదరపు అడుగు ధర గరిష్ఠంగా రూ.70 వేలు పలుకుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఐటీ కారిడార్ ప్రాంతాల్లోనూ చ.అ. రూ.20వేలకు మించి లేదు. నిజాం కాలంలో ఉత్తరాది నుంచి వచ్చిన కొంతమంది వ్యాపారులు ఇక్కడ దుకాణాలు నెలకొల్పి కిరాణా, జనరల్, డ్రై ఫ్రూట్స్, ప్లైవుడ్, స్టీల్, ప్లాస్టిక్, హార్డ్‌వేర్, శానిటరీ ఇలా రకరకాల వస్తువులను అమ్ముతున్నారు. దుకాణం చిన్నదైనా.. హోల్‌సేల్ మార్కెట్‌గా రూపాంతరం చెందింది. కాల క్రమంలో ఉత్తరాది ప్రజలు హైదరాబాద్‌కు వలస వస్తూ బేగంబజార్‌ను కేంద్రంగా చేసుకొని పరిసర ప్రాంతాల్లో స్థిరపడి తమ వ్యాపారాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించడం మొదలుపెట్టారు. ఇలా.. కొన్ని వేలమంది వ్యాపారులతో బేగంబజార్ నేడు ప్రముఖ హోల్‌సేల్ మార్కెట్‌గా పేరుగాంచింది. సుమారు అయిదు వేల దుకాణాల వరకు ఇక్కడ ఉండగా.. నిత్యం కొన్ని వేల మంది రిటైల్ కొనుగోలుదారులు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి కొనుగోళ్లు చేసి ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల ద్వారా సరకులు తరలిస్తుంటారు. వేల కోట్ల వ్యాపారం ఇక్కడి జరుగుతోంది

# అంతరిక్ష కేంద్రం నుంచి ఉరుములతో తుఫాను

మనం సాధారణంగా ఉరుములు, మెరుపులతో కూడిన తుఫాన్ దృశ్యాలను మనం భూమిమీద నుంచే అప్పుడప్పుడు చూస్తుంటాం.. ఎంతో అద్భుతంగా కనిపిస్తాయి కదా.. అయితే ఈ ఉరుములు, మెరుపులతో కూడిన థండర్ స్టార్మ్ లను మనం అంతరిక్ష కేంద్రం నుంచి చూస్తే ఎలా ఉంటుంది..దఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి వచ్చిన వీడియోలో మెరుస్తున్న సిటీ లైట్లు అలాగే భూమి ఉపరితలం నుంచి మైళ్ల నుంచి అనేక ఉరుములతో కూడిన తుఫానులు దృశ్యాలు అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఈ వీడియో వ్యోమగామి పాలో నెస్పోలీ తీశారు. ఆఫ్రికా నుంచి రష్యా వరకు భూమిని చూపుతుంది. నెస్పోలి తెలిపిన దాని ప్రకారం..ఇటలీని తాకిన అనేక తుఫానులు కూడా ఈ వీడియోలో చూడవచ్చు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు ఇలా చెప్పండి

అన్నా చెల్లెల్ల అనురాగ బంధం మరింత బలపడే రోజు.. అమ్మ చూపించే ప్రేమ, నాన్న కనబరిచే భద్రత కలిపి ప్రతిబింబించే రూపం అన్న. రాకా అంటే నిండు పున్నమి.

నిండుపున్నమి రోజు ధరించే రక్షకు రాఖీ అని పేరు. ఈ రక్షాబంధనంలో దాగిన మూడు పోగుల దారం..మూడు ముడులు...ఆరోగ్యం, ఆయువు, సంపదకు సంకేతం. రాఖీ పండుగ శుభాకాంక్షలు ఇలా చెప్పేయండి..

ఆగష్టునెల వచ్చిందంటే చాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులంతా రాఖీ ఏరోజు వచ్చిందా అని కేలండర్ తిరగేస్తారు. రక్త సంబంధం ఉన్నా.. లేకున్న అక్కా తమ్ముళ్లుగా బంధాలని పంచీ పెంచే పండుగే రాఖీ. కులమతాలకు అతీతంగా చేసుకునే పండుగ ఇది. మీ సోదర సోదరీమణులకు అర్థవంతమైన శుభాకాంక్షలు, వాట్సాప్ సందేశాలు పండగ రోజు రాఖీ పండగ శుభాకాంక్షలకు సంబంధించిన ప్రత్యేక సందేశాలు, మెసేజీలు, మీ తోబుట్టువులతో పంచుకోండి.

అమ్మలో అనురాగం..నాన్నలో ప్రేమ
కలగలిపిన బంధం ఇది..
రక్షాబంధన్ శుభాకాంక్షలు
నన్ను ఆటపట్టించే అల్లరోడు
సంతోషాన్ని కలిగించే స్నేహితుడు
అనుక్షణం అండగా నిలిచే బంధం
రక్షాబంధన్ శుభాకాంక్షలు
చిరునవ్వుకు చిరునామావి
మంచిమనసుకి మారురూపానివి
మమతలకు ప్రాకారానివి
ఆప్యాయతకు నిలువెత్తు రూపానివి
రక్షాబంధన్ శుభాకాంక్షలు
సోదరుడిని మించిన ధైర్యం.. సోదరిని మించిన స్నేహితులు
ఎవరూ ఉండరు..హ్యాపీ రక్షా బంధన్
అలకలు, పోట్లాటలు ,బుజ్జగింపులు, ఊరడింపులు
ఏళ్లు గడిచినా చెదరని బంధం
రాఖీ పండుగ శుభాకాంక్షలు
అక్కా తమ్ముళ్ల అనురాగబంధం .. అన్నా చెల్లెళ్ల ఆప్యాయ బంధం
అదే రక్షా బంధనం...హ్యాపీ రక్షా బంధన్
అమ్మలా అనురాగం పంచావు..నాన్నలా లాలించావు
నువ్వే నా ధైర్యం అన్నయ్య...
రాఖీ పండుగ శుభాకాంక్షలు
అపురూపమైన అన్న చెల్లెళ్ల అనుబంధం
ఆప్యాయతకు ప్రతిరూపం
రాఖీ పండుగ శుభాకాంక్షలు
ఒకే కడుపున పుట్టకపోయినా ప్రేమను పంచిన
సోదరులు, సోదరీమణులు అందరకీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
నా జీవితంలోని ప్రతి మలుపులో అండగా నిలిచే సోదరుడికి
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
నువ్వే నాకు రక్ష..
ఎల్లలి ఎరగని నీ వాత్సల్యం, అనురాగం, ఆప్యాయతలు
నేను కలకాలం చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ
ఆదరాభిమానాలను చూపిన నా అన్న దమ్ములకు, అక్క చెల్లెళ్లకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు..
అన్న క్షేమాన్ని కోరుతూ చెల్లెలు పడే తపన.
చెల్లికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి
భరోసా ఇవ్వాలని అన్న పడే ఆరాటం.
వీటికన్నా స్వచ్ఛమైన ప్రేమ.
ఎన్నికోట్లు ఖర్చుపెట్టినా రాదు కదా...
అలాంటి అన్నా చెల్లెల అనుబంధానికి ప్రేమతో రక్షాబంధన్ శుభాకాంక్షలు.
అందమైన అనుబంధం..
అంతులేని అనురాగం.
అన్నా చెల్లెల్ల బంధం.
ప్రేమతో రక్షాబంధన్ శుభాకాంక్షలు.
ఒక్క తల్లి బిడ్డలం కాకపోయిన ..
అంత కంటే ఎక్కువ అనురాగాన్ని పంచిన
ప్రియ సోదరికి రక్షాబంధన్ శుభాకాంక్షలు.
చిగురాకు వర్ణంలో.. చిరుకోయిల సంగీతంలా..
సుప్రభాత గీతికలో .. సుమ పరిమళ పల్లవిలా..
వసంతమై నవ్వుకోవమ్మా.. !
చిన్నారి చెల్లెమ్మా.. ప్రియమైన అక్కచెల్లెల్లు, అన్నా తమ్ములకు
రక్షాబంధన్ శుభాకాంక్షలు.
అన్నయ్యా.. చిరునవ్వుకి చిరునామానివి..
మంచి మనసుకు మారు రూపానివి..
మమతలకు ప్రాకారానివి..
అప్యాయతకు నిలువెత్తు రూపానివి!!! రక్షాబంధన్ శుభాకాంక్షలు.

## ఆస్పత్రిలో అన్న,తమ్ముడికి రాఖీ కట్టి.. ప్రాణాలు వదిలిన చెల్లెలు



రాఖీ పండుగ అనగానే అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముడు గుర్తొస్తారు. ఎన్ని గొడవలు పడ్డా..ఎక్కడున్నా ఆ రోజు సోదరులకు రాఖీ కట్టి తమ ప్రేమానురాగాలను చాటుతారు.కష్టాలు వచ్చినా..కన్నీళ్లు వచ్చినా ప్రాణాలున్నంత వరకు ఒకరినొకరు అండగా ఉంటామని చెప్పుకుంటారు. అది రక్తసంబంధానికి ఉన్న విలువ. అయితే కాసేపట్లోనే చనిపోతానని తెలిసిన ఓ సోదరి ఆస్పత్రిలోనే తన సోదరులకు రాఖీ కట్టి తుది శ్వాస విడిచింది. ఈ హృదయవిదారక ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలంలో జరిగింది.తాను బతుకుతానో లేదోనని చివరి సారిగా తన అన్న,తమ్ముడికి రాఖీ కట్టింది. రాఖీ కట్టిన కొన్ని గంటల్లోనే తుది శ్వాస విడిచింది. ఆస్పత్రి బెడ్ పై నుంచే రాఖీ కట్టిన ఈ వీడియో చూస్తే అందరినీ కలిచివేస్తోంది. చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి. అసలేం జరిగిందంటే.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెందిన ఓ సోదరి కోదాడలోని ఓ కళాశాలలో పాల్ టెక్నిక్ చదువుతోంది. ప్రేమ పేరుతో ఓ ఆకతాయి నిత్యం వేధిస్తుండటంతో మనస్తాపం చెందిన బాలిక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన బంధువులు చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే రాఖీ పండుగ వరకు బతుకుతానో లేదోనని శనివారం(ఆగస్టు 17న) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ బాలిక.. తన అన్నదమ్ముళ్లను పిలిచి బెడ్ పై నుంచే రాఖీ కట్టింది. తర్వాత కొన్ని గంటలకే తుది శ్వాస విడిచింది. నర్సింహుల పేట పోలీసులు ఆ ఆకతాయిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మా ఐపీఓ ప్రారంభం.. పూర్తి వివరాలివే..




దిల్లీ: ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపీఓ ప్రారంభమైంది. ఆగస్టు 1 వరకు మదుపర్లు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఐపీఓ షరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.రూ.680 కోట్ల విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపీఓలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచింది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపీఓలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని పేర్కొంది.పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేశాయి.

ఐపీఓ పరిమాణంలో 75 శాతం అర్హత గల సంస్థాగత మదుపర్లు , 15 శాతం సంస్థాగతేతర మదుపర్లు, మిగిలిన 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. మదుపర్లు రూ.14,938తో కనీసం 22 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, యాంబిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కంపెనీ ఐపీఓకి లీడ్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాను 2004లో ఏర్పాటుచేశారు. ఇది ఒక 'కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ సంస్థ'. భారత్ సహా విదేశీ కంపెనీలకు ఇది వివిధ రకాల ఫార్మా ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అలెంబిక్ ఫార్మా, ఆల్కెమ్ లేబొరేటరీస్, సిప్లా, డాబర్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెటిరో హెల్త్‌కేర్, ఇప్కా ల్యాబ్స్, మ్యాన్‌కైండ్ ఫార్మా, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్, మైక్రో ల్యాబ్స్, మైలన్ ఫార్మా, నాట్కో ఫార్మా, సన్ ఫార్మా, అమిషీ కన్స్యూమర్ టెక్ (ది మమ్స్ కంపెనీ) వంటి కంపెనీలు ఏకమ్స్ ఫార్మా క్లయింట్ల జాబితాలో ఉన్నాయి.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు.. సెన్సెక్స్ ఏ 81,320




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:24 గంటల సమయంలో సెన్సెక్స్ 62 పాయింట్లు నష్టపోయి 81,320 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 5 పాయింట్లు కోల్పోయి 24,830 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.73 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటన్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్ అండ్ టీ, టాటా స్టీల్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, ఎం అండ్ ఎం, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. ఆసియా మార్కెట్లు నేడు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 79.45 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,475 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.5,666 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు.

# హల్దీరామ్స్‌లో 51% వాటాకు బ్లాక్‌స్టోన్ రూ.40,000 కోట్ల బిడ్!

దేశీయ చిరుతిళ్ల ఉత్పత్తి సంస్థ హల్దీరామ్స్‌లో వాటా కొనుగోలు కోసం బ్లాక్‌స్టోన్ కొత్త ఆఫర్‌తో ముందుకు రావొచ్చని తెలుస్తోంది. తద్వారా భారత స్నాక్స్ మార్కెట్లోకి ఆ ప్రైవేటు ఈక్విటీ సంస్థ అడుగుపెట్టే అవకాశం కనిపిస్తోంది.హల్దీరామ్స్‌లో 51% వాటా కోసం రూ.40,000 కోట్ల వరకు బిడ్ దాఖలు చేయొచ్చని కొనుగోలు చర్చలతో సంబంధమున్న వ్యక్తులను ఉటంకిస్తూ ఒక ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. అంటే హల్దీరామ్స్ విలువను రూ.70,000-78,000 కోట్ల వరకు లెక్కగట్టినట్లు అవుతుంది. చర్చల అనంతరం తుది ఆఫర్ వివరాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఒక శాశ్వత లైసెన్సు ద్వారా హల్దీరామ్స్ ఉత్పత్తుల వ్యాపారంపై బ్లాక్‌స్టోన్‌కు నియంత్రణ వస్తుంది.రెస్టారెంట్లు, బ్రాండ్ లైసెన్సులపై ఇంకా నిర్ణయం జరగలేదని ఆ వర్గాలు చెబుతున్నాయి. బ్రాండ్ హక్కులు, రెస్టారెంట్ కార్యకలాపాలపై హక్కులు హల్దీరామ్ కుటుంబానికే ఉండొచ్చని అంచనా. త్వరలోనే ఈ ఒప్పందం జరగడానికి అవకాశాలున్నాయని ఒక బ్యాంకరు పేర్కొన్నారు. విక్రయ నిబంధనల్లో భాగంగా హల్దీరామ్స్ బ్రాండ్‌ను ఉపయోగించుకున్నందుకు కొత్త యజమానుల నుంచి హల్దీరామ్ కుటుంబానికి వార్షిక రాయల్టీ లభించొచ్చు. ఈ అంశంపై వ్యాఖ్యానించడానికి హల్దీరామ్ సీఈఓ క్రిషన్ కుమార్ చుటానీ నిరాకరించారు.




# ఈ క్యాండీల్ని తొక్క తీసే తినాలి!

చాక్లెట్, బిస్కెట్, క్యాండీ... ఇలా ఏదైనా కానీ రుచితోపాటూ రూపంలోనూ కాస్త వెరైటీగా కనిపిస్తేనే పిల్లల్ని మరింత ఆకట్టుకుంటుంది. అది దృష్టిలో పెట్టుకునే తయారీదారులు రకరకాల బొమ్మలతో వచ్చే తినుబండారాల్ని మార్కెట్లోకి తీసుకొస్తుంటారు.ఇక్కడున్న పీలబుల్ గమ్మీ క్యాండీ కూడా అలా తయారైందే. మామిడి, అరటి, ద్రాక్ష పండ్ల రుచులతో ఉండటమే కాదు, అచ్చంగా వాటిని తిన్న అనుభూతిని ఇవ్వడానికే ఇలా సరికొత్తగా ఆయా పండ్లలా పీలబుల్ రూపంలో వచ్చాయి. తొక్కతీసి అరటి పండును ఒలిచినట్టుగా పైనున్న పొరను తొలగించి లోపలున్న గమ్మీని గుటుక్కుమనిపించొచ్చు. పల్చని ఎలాస్టిక్ జెల్‌తో తయారుచేసిన బయటి పొర తీసిపారేసేదే అయినా దానివల్ల లోపలున్న గమ్మీకి ఎలాంటి ఇబ్బందీ ఉండదట. పుట్టినరోజులప్పుడు ఈ క్యాండీల్ని పంచారంటే- చూడ్డానికీ, తినడానికీ బుజ్జాయిలకు తమాషాగా ఉంటుంది మరి!



# డిజైనర్ కత్తెరలొచ్చాయ్!



గ్రీటింగ్ కార్డులూ, ఫొటోఫ్రేములూ, చార్ట్ పేపర్లూ తయారుచేసేప్పుడు కాగితపు అంచుల్ని అందంగా వంపులు వంపులుగా కత్తిరించాలంటే... పిల్లలకే కాదు, పెద్దలకూ చాలా సమయం పట్టేస్తుంది.అదే క్షణాల్లో కాగితం చుట్టూ డిజైన్ అంచుల్ని తేవాలనుకుంటే మాత్రం ఇక్కడున్న జిగ్‌జాగ్ పేపర్ షేపర్ సిజర్స్‌ని వాడితే సరి. మామూలుగా కత్తిరిస్తూనే పేపర్‌కి రకరకాల డిజైన్లు తేచ్చే యొచ్చు. వేరు వేరు కటింగ్ బ్లేడ్స్‌తో వీటిల్లో బోలెడన్ని రకాలున్నాయి. అంతేకాదు, ఆకులూ, పువ్వులూ, జంతువులూ, పక్షులూ, పండ్లూ... ఇలా ఎన్నెన్నో ముద్దొచ్చే ఆకారాల్లో కాగితాల్ని అలంకరించుకోవ డానికి షేప్ పేపర్ పంచ్ సెట్ కూడా దొరుకుతోంది. ఈ వెరైటీ కత్తెరల్నీ, పంచ్ సెట్‌నీ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ చేసే పిల్లలకు బహుమతిగా ఇచ్చి చూ డండి... కచ్చి తంగా తమ ఆర్ట్‌లో ఇంకాస్త సృజనను చూపిస్తారు!

# గోంగూర తింటే.. ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు..! లాభాలు తెలిస్తే అవాక్కే..



గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి.ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.గోంగూర పూలను దంచి అరకప్పు రసం చేసి దాన్ని వడకట్టి దానిలో అరకప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండుపూటలా తాగితే. కంటికి మంచి జరుగుతుంది. గోంగూర ఆకుల పేస్ట్‌ను తలకు పట్టించి కొంతసేపు అయ్యాక స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం, చుండ్రు సమస్య తగ్గుతుంది.గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. వారంలో మూడు, నాలుగు సార్లు తీసుకుంటే.. హైబీపిని పూర్తిగా కంట్రోల్ చేస్తుంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది.గోంగూరలో ఉండే క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. అంతే కాకుండా దీనిని పులిహోరలా చేసుకుని కూడా తినొచ్చు. గోంగూర నుంచి తీసిన జిగురును నీటిలో కలిపి తాగితే విరేచనాలు తగ్గుతాయి.పీరియడ్స్ సమయంలో మహిళలు కాళ్లు లాగడం, నడుం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. నీరసంగా ఉంటారు. ఇలాంటి సమయంలో గోంగూర తినడం వల్ల వారి శరీరానికి శక్తి లభిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గోంగూర ఉపయోగపడుతుంది. గోంగూరలో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.

# మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల వేతనాల అమలుపై పోరాడుదాం

**- పి ఆర్ సి వేతన సవరణలు చేయాలని డిమాండ్ చేసిన మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం.**



**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మున్సిపల్ కార్మికుల సమస్యలపై సోమవారం గోదావరిఖనిలోని బస్టాండ్ ఏరియాలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, గాంధీనగర్ ఇతర ప్రధాన కూడళ్లలో మున్సిపల్ కార్మికులు సమస్యలపై ఉదయం ఐదు గంటల నుండి కార్మికులతో ముఖాముఖిగా మాట్లాడిన ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కాంట్రాక్ట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. ఏసురత్నం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసురత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో వేదన సవరణ చేయలేదని కావున వెంటనే చేయాలని 30-07- 2024 ఇందిరా పార్క్ వద్ద ఏఐటీయూసీ నాయకత్వాన భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ ఉద్యోగులు కార్మికులు పే-రివిజన్ (వేతన సవరణ) చేయాలని అప్పటివరకు ఇప్పుడున్న జీతానికి అదునంగా మరొక 3500 ఇవ్వాలని మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు వేతనం చెల్లించాలని మరియు కార్మికులకు ప్రమాదవ శాత్తు మరణిస్తే 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాలని అలాగే అవుట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్ అయితే ఉద్యోగ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నిరంతరం ఒక ప్రాంతం బాగుండాలంటే ఉదయాన్నే లేచి కార్మికులందరూ నగరాన్ని చెత్తాచెదారాన్ని తొలగించి అందంగా తీర్చిదిద్దే కార్మికులకు కనీస సౌకర్యాలతో పాటు వారికి పనిముట్లు ఇవ్వకుండా సంబంధించిన అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని ముఖ్యంగా గ్లౌజెస్ ,మాస్కులు, యూనిఫామ్, బూట్లు, సబ్బులు, బెల్లం, రైన్ కోట్లు ఇంకా వారికి కావలసిన ఇతర వస్తువులను అంది ఇవ్వకపోవడం దురదృష్టకరమని మరియు నెలకొకసారి వారి ఆరోగ్య రీత్యా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వారు నగరపాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కందుకూరి రాజారత్నం, ఏంఏ. గౌస్, మద్దెల దినేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికుల సమన్వయ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీకి కన్వీనర్ గా ఏం. ఏ గౌస్ గారు మరియు కో-కన్వీనర్ గా మద్దెల దినేష్ మరియు కార్యనిర్వాహన సభ్యులుగా రాజేందర్ సారయ్య రాయమల్లు స్వరూప లత రవి రాజేశ్వరి పద్మ లక్ష్మి, మల్లమ్మ, ముంతాజ్ లతో కమిటీ వేయడం జరిగిందన్నారు.

# ప్రమాదాలకు నిలయుంగా తల్లాడ బస్టాండు ప్రాంతం..










**- స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డు లేక నిత్యం జరుగుతున్న ప్రమాదాలు..**
**- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు..**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండ్ ప్రాంతం మారింది. బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండు ప్రాంగణంలో నుండి బస్సులతోపాటు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వస్తుండటంతో ప్రధాన రహదారి మీద కూడా అతివేగంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా బస్టాండ్ లోపలికి వెళ్ళేటప్పుడు సూచిక బోర్డు కూడా లేవు. ఈ నేపథ్యంలో గతంలో ఆ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం ఆదివారం రోజున ద్విచక్ర వాహనాన్ని అకస్మాత్తుగా బస్సు ఎదురుగా ఢీకొట్టడంతో అతనికి తృటిలో ప్రాణాప్రాయం తప్పింది. ఇలా అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు సూచిక బోర్డులు పెట్టకుండా వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలంటే ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

# తల్లాడలో అందుబాటులోకి రాని మరుగుదొడ్లు




**- సీజనల్ వ్యాధులు సోకుతున్నా పట్టించుకోని తల్లాడ అధికారులు..**
**- మరుగుదొడ్లు తలుపులు తీసే నాధుడే లేరా..**


**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** తల్లాడలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఇటీవల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.

ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. అవి నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురావడం లేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటి తలుపులు తీయకపోవటంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## .ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**- పరమలించిన సోదరీ, సోదరుల అనుబంధం**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 19 అక్షరం న్యూస్:** సోదరి సోదరుల ప్రేమకు ప్రతీక అయినా రక్షాబంధన్ వేడుకలు పెద్దపల్లి జిల్లాలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా నిర్వహించుకున్నారు. వివాహ బంధాల్లో, ఉద్యోగరీత్యా, చదువుల కోసం సుదూర ప్రాంతాల్లో ఉంటున్న సోదరీలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు తరలివచ్చారు. తమ సోదరులకు రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి తమ సోదరి ప్రేమను తెలియజేయగా, సోదరులు తమ సోదరీలకు కానుకలు ఇచ్చి ప్రేమను చాటుకున్నారు. నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష ఒకరికి ఒకరు అండగా ఉంటామని చాటుకునేలా.. అనేది ప్రతిబింబించేలా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. రాఖీ పౌర్ణమి నేపథ్యంలో బస్సులు, రైళ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ఆదివారం సెలవు దినం కావడంతో అదేరోజు చాలామంది తమ సోదరుల వద్దకు చేరుకున్నారు. సోమవారం ఉదయాన్నే రాఖీ సోదరులకు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## విజ్జన్నకు రాఖీ కట్టిన తన సోదరి..



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 19 అక్షరం న్యూస్:** సోమవారం రోజున రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని ఎలిగేడు మండలంలో శివపల్లి గ్రామంలోని వారి నివాసంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకి తన సోదరి.. అంజలి దేవి రాఖి కట్టారు. ఈ సందర్భంగా స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతీ ఉద్యోగికి బదిలీ సహజం

**- రఘునాథపల్లి ఎస్సై నరేష్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఆగస్టు 19:** ప్రతీ ఉద్యోగికి బదిలీ సహజమని, వృత్తి నిర్వహణలో చేసిన సేవలు ప్రజల గుర్తింపు పొందేలా ఉండాలని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. రఘునాధపల్లి పోలీస్ స్టేషన్ లో రెండు సంవత్సరాల పాటు ఏఎస్ఐగా పని చేసిన ఉబేదుల్లా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం జరిగిన వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమానికి ఎస్ఐ డినరేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉబేదుల్లాను ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది. శాలవాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సామల శ్రీనివాస్, వీరన్న, యాకయ్య, పోతుల శ్రీనివాస్. భాస్కర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో ఘనంగా రక్షాబంధన్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 19:** అక్కా తమ్ముడు.. అన్నా చెల్లెల అనురాగం..ఆప్యాయతతో పాటు ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచేదే రాఖీ. అక్కా తమ్ముళ్ల అనురాగానికి, అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతిబింబంగా నిలిచే రక్షాబంధన్ పండుగను మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మెట్టినింటి నుండి పుట్టింటికి వచ్చిన అడపడచులతో పల్లెలు కళకళలాడాయి.. అక్కా. చెల్లెళ్లు.. తమ అన్నా తమ్ములకు ప్రేమానురాగాలతో రాఖీలు కట్టి స్వీట్లు తినిపించడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. రాఖీ పండుగ సందడితో ఆలయాలు భక్తులు..బస్టాండ్లు మహిళ ప్రయాణికులతో కిటకిటలాడాయికాగా మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ ఘనంగా నిర్వహిస్తున్నారు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఇంట్లో రక్షాబంధన్ వేడుకలు రాఖీ కట్టిన సోదరిమణులు

**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** లిరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హైదరాబాద్ లోనే తన నివాసంలో సోమవారం రాఖీ వేడుకలు జరుపుకున్నారు. మక్కాన్సింగ్ సోదరీమణులు విమ్లా సునీత కలిసి రాజ్ ఠాకూర్ కు ఆయన సతీమణి మనాలి ఠాగూర్కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు . ప్రతి రాఖీ పౌర్ణమి కి తాను తన సోదరీమణులతో రాఖీ పండుగ జరుపుకుంటానని మక్కాన్సింగ్ అన్నారు.



## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 19(అక్షరం న్యూస్):** సోదరీ సోదరుల ఆప్యాయతకు ప్రతీకైనా రాఖీ పౌర్ణమిని సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు అంబరాన్నంటాయి. అక్కాచెల్లెళ్లు వారి సోదరులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటగా, సోదరులు వారికి కానుకలు ఇచ్చారు. మెట్టినింటి నుంచి పుట్టింటికి రాఖీలు కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. దీంతో ముల్కనూర్ బస్టాండ్, స్వీట్ షాపులు, వివిధ దుకాణాలు రద్దీగా మారాయి.

## పాల్వంచలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం.హెచ్.ఓ

**- వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు డీఎం.హెచ్.ఓ డా. :భాస్కర్ నాయక్**




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఆగస్టు.19/ అక్షరం న్యూస్** : వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ హెచ్చరించారు. పాల్వంచ పట్టణంలోని విజయసాయి హాస్పిటల్, గణేష్ నర్సింగ్ హెూమ్, సత్య డయాగ్నస్టిక్, కావ్య డయాగ్నస్టిక్, పలు ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు మరియు రక్త పరీక్ష కేంద్రాలు అలాగే స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు పొందాలని, స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, ఆసుపత్రులలో ,స్కానింగ్ సెంటర్లలో డాక్టర్లు మాత్రమే స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలని ,అర్హత లేని వారు వైద్యం చేసిన, వైద్య పరీక్షలు నిర్వహించిన చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అందించాలని పేర్కొన్నారు. ఆయన వెంట డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్,పీఓ డాక్టర్ బాలాజీ నాయక్ ఉన్నారు.

## సీఐని కలిసిన పద్మశాలీ సంఘం నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 19:** రఘునాథపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డిని మండల పద్మశాలీ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐ శ్రీనివాస్ రెడ్డితో పాటు ఎస్ఐ డి.నరేష్ ను పద్మశాలీ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండ నేరుగా పోలీస్ స్టేషను వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు. తగాదాలకు తావివ్వకుండ ప్రజలు స్నేహాభావంతో ఉండాలని సూచించారు. కార్యక్రమం లో పద్మశాలీ సంఘం రాష్ట్రనాయకుడు, రాపోలు రామ్మూర్తి, వల్లాల అశోక్, చింతకింది కృష్ణమూర్తి, రాపోలు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు రాఖీ కట్టిన తబిత ఆశ్రమ చిన్నారులు



**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో రాఖీ పండగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ కి రామగుండం పట్టణంలోని తబితా అనాథాశ్రమంలో చిన్నారులు అదనపు కలెక్టర్కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా రాఖీపౌర్ణమి వేడుకలు నిర్వహించుకుంటారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో లోకల్ బాడిస్ అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో పాటు ఇతర అధికారులు రావుఫ్ ఖాన్ మరియు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్, విమల పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ముర్ముతో రాఖీ వేడుకల్లో పాల్గొన్న విఖ్యాత్



**జ్యోతి నగర్ ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రపతి భవన్ లో జరిగిన వేడుకల్లో ఎన్ టి పి సి నుండి ఇటీవలే పదవి విరమణ పొందిన ఉద్యోగి ఎస్ ఇంద్రాచారి మనుమడు విఖ్యాత్ పాల్గొని రాష్ట్రపతికి రాఖీ ధరించినట్లు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన రాఖీ వేడుకలకు హైదరాబాద్ కు చెందిన పోడూరు ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న ఎస్ విఖ్యాత్ తో పాటు మరో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వేడుకలకు పంపించారని ఎస్ ఇంద్రాచారి తెలిపారు. రామగుండం ఎన్టిపిసి పదవి విరమణ ఉద్యోగి ఎస్ ఇంద్రాచారి కూతురు ప్రతిభా రవి కుమారుల కొడుకు ఎస్ విఖ్యాత్ కొంతకాలం రామగుండంలోనే ఉండి ఇటీవల హైదరాబాద్ కు వెళ్లారని అన్నారు, రాఖీ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపతి మురుముకు రాఖీ ధరించి వేడుకల్లో పాల్గొనడం పట్ల స్థానిక ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు .

# బీఎస్పీ కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**- రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దు**

**- రిటైర్డ్ జీఎం: శనగ వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.19/ అక్షరం న్యూస్:** బహుజనులకు రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దని సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి బీఎస్పీని చేరువ చేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్రంలోని జాయింట్ సెక్రటరీ, డైరెక్టర్ మరియు డిప్యూటీ సెక్రటరీ వంటి 45 ఉన్నత పోస్టులపై డైరెక్టుగా లెటరల్ ఎంట్రీ ద్వారా రిక్రూట్ మెంట్ నిర్ణయం సరైంది కాదని, తద్వారా డైరెక్ట్ రిక్రూట్ మెంట్ అయిన వారికి ప్రమోషన్ లో అన్యాయం జరుగుతుందని, దీనితో పాటు ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులకు ఈ ప్రభుత్వ నియామకాల్లో వారి కోటాను నిష్పత్తిలో నియామకం ఇవ్వకపోతే అది నేరుగా రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందన్నారు. మరియు ఈ ఉన్నత పదవులను ఎటువంటి నియమాలు లేకుండా ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయడం బిజెపి ప్రభుత్వం యొక్క ఏకపక్షంగా ఉంటుందని, ఇది చట్ట విరుద్ధం మరియు రాజ్యాంగ విరుద్ధం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగబోవు భారత్ బంద్ లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మతమైనార్టీలైన బహుజనులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, జిల్లా మహిళా కన్వీనర్ యెర్రంశెట్టి రాజేశ్వరి, కోళ్లపూడి ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా రాఖీ పండుగ సంబురాలు

**- తోటి కౌన్సిలర్ల కు రాఖీ కట్టిన కాపు సీతాలక్ష్మి ని ఆశీర్వదించిన కౌన్సిలర్స్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు .19/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి రాఖీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి కౌన్సిలర్లు, నాయకులకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం వారి వద్ద నుండి ఆశీర్వాదం అందుకున్న చైర్పర్సన్ ను అందరు కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా రాఖీ పండుగను సాంప్రదాయ రీతిలో జరుపుకున్నామని. అన్నలకు, తమ్ముళ్లకు ,అక్కచెల్లెళ్ళు రాఖీని కట్టి వారి ఆత్మీయతను చాటుకుంటారని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి కౌన్సిలర్ నాయకులకు రాఖి కడుతూ వారి ఆశీర్వాదాన్ని అందుకుంటున్నానని, నాలుగు సంవత్సరాలు అందరం ఎంతో కలిసిమెలిసి ఉన్నామని, ప్రతి సంవత్సరం ఎవరెవరు ఎక్కడ ఉన్నా రాఖి పండగ రోజు ఖచ్చితంగా అందరూ కార్యాలయానికి చేరుకొని రాఖీ కట్టించుకోని నన్ను ఆశీర్వదిస్తారని వారు అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలు కాకుండా ప్రతి సంవత్సరం ఇలాగే రాఖి పండగ జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దామోదర్ కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, ప్రసాద్ బాబు, విజయ్ కుమార్, వేణుగోపాల్, అనిల్, సత్యనారాయణ చారి, నాయకులు యూసుఫ్, కొండ, మునిగడప వెంకటేశ్వర్లు ,బ్యాండ్ దుర్గ , కేకే శ్రీనివాస్, పీక కృష్ణ, మాచర్ల శీను, సుధాకర్, వాసు, పాల్గొని ఆశీర్వదించారు.

# రుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలి

**- అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఆగస్టు.19/అక్షరం న్యూస్:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2 లక్షల రూపాయల ఒకే దఫా రుణమాఫీని అధికారం కోల్పయిన బీఆర్ఎస్ పార్టీ, ప్రజలచే ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని, గోబెల్స్ ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు అంచెల రుణమాఫీ పథకాన్ని చేపట్టిందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండాలనే నిబంధన విధిగా పెట్టిందన్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రేషన్ కార్డు, రుణం 2 లక్షలు దాటితే రైతులు అట్టి పైకము కట్టి రుణమాఫీ పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇట్టి నిబంధనలకు అనువుగా వున్నా ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తింపచేసిందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా రాద్దాంతం చేస్తున్నారని , 22 వేల ఖాతాలకు సంబందించిన నిధులు రిటర్న్ అయ్యాయని, 8 వేల ఖాతాలు క్లియర్ చేసి 44 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఎవ్వరికైనా సాంకేతికపరంగా రాకపోతే ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ వర్తింపచేశారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పై యదార్థాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలనీ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ప్రజల దరిజేరనీయకుండా ప్రజలను చైతన్యవంతులను చెయ్యాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, వసుమల్ల సుందర్, ఉండేటి శాంతివర్ధన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఘనంగా రాఖీ వేడుకలు

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 19 అక్షరం న్యూస్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా వేడుకలు జరిగాయి. అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి అంగన్వాడి కేంద్రం చిన్నారులు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కు రాఖీ కట్టి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ, వెలకట్టలేని బంధాలను, అనుబంధాలను గుర్తు చేసేది రక్షాబంధన్ అని, ఈ రక్షా బంధన్ వేళ వయసుతో సంబంధం లేకుండా, బీద, గొప్ప అన్న బేధం లేకుండా సోదరులు చల్లగా ఉండాలనీ సోదరీమణులు అందరూ తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, అంగన్వాడి చిన్నారులు, టీచర్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609